


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :303 శనివారం , ఫిబ్రవరి 28, 2026, పేజీలు -20 వెల :5/-


## ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప

# ఆధారాలేవీ

●కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు ●ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు

●కేజ్రీవాల, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత ●మైకోర్టులో సవాల్ చేస్తామని సిబిఐ వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రివాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన -మిగతా2లో




## న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

-కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా
-కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు
-ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం



## కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్



-మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా
-నేను నిర్దోషినని కోర్టు నిరూపించంది
-నన్ను దొంగగా చిత్రీకరించి ప్రచారం చేశారు
-కోర్టు తీర్పుతో ఉద్వేగానికి లోనైన కేజ్రీవాల్

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

### బకాయల కోసం రూ.745 కోట్లు విడుదల

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను -మిగతా2లో

## సీఎం రేవంత్‌తో మాజీ మావోయిస్టు నేతల భేటీ



సచివాలయంలో సీఎంను కలిసిన ఆరుగురు మాజీ మావో నేతలు

సీఎంను కలిసిన వారిలో దేవ్‌జీ, రాజిరెడ్డి, బడే చొక్కారావు తదితరులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పలు అంశాలపై చర్చలు జరిగినట్టు సమాచారం దశాబ్దాల పాటు అడవిని నమ్ముకుని సాయుధ పోరాటం చేసిన మావోయిస్టు పార్టీ అగ్రనేతలు ఇప్పుడు ప్రజాస్వామ్య మార్గంలోకి అడుగుపెడుతున్నారు. కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' చివరి అంకానికి చేరుకోవడంతో, కీలక నేతలు వరుసగా లొంగిపోతున్నారు. ఈ క్రమంలో, హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆరుగురు మాజీ మావోయిస్టు నేతలు ఈరోజు భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. -మిగతా2లో

## మా పెళ్లి విందుకు రండి

### మోడీ అమిత్‌షాలను ఆహ్వానించిన విరోషా జంట



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గురువారం పెళ్లి చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న రిసెప్షన్ ఏర్పాట్లలో ఉన్నారు. గురువారం ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో వీరి పెళ్లి జరిగింది. ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం..సాయంత్రం కొడవ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. ఈ పెళ్లికి అతి కొద్ది మంది బంధుమిత్రులను మాత్రమే ఆహ్వానించారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో చాలా -2

## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ..

### కుమారుడి వివాహానికి ప్రత్యేక ఆహ్వానం

ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ -కుమారుడి వివాహ వేడుకకు రావాలని ప్రత్యేక ఆహ్వానం-క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక సమావేశం -మార్చి 5న హైదరాబాద్‌లో జరగనున్న వివాహ వేడుక



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఏపీ సీఎం చంద్రబాబును తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహానికి హాజరు కావాలని చంద్రబాబును భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు. 2

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

### పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం
### రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనన కెటిఆర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని 2

## జూబ్లీహిల్స్ ఫ్లై ఓవర్ పనులు ప్రారభం

### ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు -పనులు పరిశీలించిన సిపి సజ్జనార్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు.నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ -మిగతా2లో



## రాజ్యసభ రేసు: తెలంగాణలో రెండో సీటుపై కాంగ్రెస్ ఉత్కంఠ

-రాజ్యసభ ఎన్నికలపై కాంగ్రెస్ ప్రత్యేక కసరత్తు
-సామాజిక సమీకరణాల కన్నా 'ఫైర్‌పవర్' ఉన్న నేతలకే ప్రాధాన్యం
-పలు రాష్ట్రాల్లో సీట్ల కోసం తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్న ఆశావహులు
-అభ్యర్థుల ఎంపికపై అధిష్ఠానందే తుది నిర్ణయం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పది రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ అధిక -మిగతా2లో

## సౌమ్య కుటుంబానికి విశ్రాంత ఉద్యోగుల బాసట

ఒకరోజు పెన్షన్ మొత్తం 2.80 లక్షలు సేకరణ

మంత్రి జూపల్లి చేతుల మీదుగా కుటుంబానికి అందచేత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అండగా నిలిచింది. అసోసియేషన్ సభ్యులు తమ ఒక రోజు పెన్షన్ మొత్తాన్ని విరాళంగా-మిగతా2లో

## ఢిల్లీ మద్యం కేసులో కవితకు క్లీన్ చిట్.. స్పందించిన ధర్మపురి అరవింద్

-ఈ కేసులో సాక్ష్యాలు లేవని మాత్రమే కోర్టు తెలిపిందన్న ఎంపీ
-కవితకు క్లీన్ చిట్ రాలేదని అరవింద్ వ్యాఖ్య
రాజకీయాల్లో చాలామంది చాలా రకాలుగా మాట్లాడుతారన్న ఎంపీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఢిల్లీ మద్యం కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు క్లీన్ చిట్ రావడంపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కవిత సహా పలువురికి ఊరట కలిగిస్తూ 2

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**-మొదటిపేజీ తరువాయి:** మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం కావడంతో పాటు, ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు.

## సీఎం రేవంత్‌తో మాజీ మావోయిస్టు నేతల భేటీ

**-మొదటిపేజీ తరువాయి:** ఇటీవలే డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయిన సీనియర్ నేతలు తిప్పిరి తిరుపతి (దేవ్‌జీ), మల్లా రాజిరెడ్డి (సంగ్రామ్), బడే చొక్కారావు (దామోదర్), నూనె నరసింహారెడ్డి (గంగన్న)లతో పాటు సుజాతక్క, చంద్రన్నలు ముఖ్యమంత్రిని కలిశారు. దశాబ్దాల అజ్ఞాతవాసం తర్వాత ఈ అగ్రనేతలంతా నేరుగా అధికార కేంద్రమైన సచివాలయంలో ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితో భేటీకి వెళుతున్న సమయంలో మీడియా ప్రతినిధులు "సీఎంతో ఏం చర్చిస్తారు?" అని ప్రశ్నించగా, అగ్రనేత దేవ్‌జీ స్పందిస్తూ "పొలిటికల్ ఎజెండా" అని క్లుప్తంగా సమాధానం ఇచ్చారు. దీనితో వీరంతా భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. లొంగిపోయిన నేతల పునరావాసం, వారి కుటుంబాల భద్రతపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వీరు చేపట్టబోయే తదుపరి కార్యాచరణపై సీఎంకు వివరించినట్లు సమాచారం.

## మా పెళ్లి విందుకు రండి

**-మొదటిపేజీ తరువాయి:** మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రిసెప్షన్‌కు రావాలని ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం అందించారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. పెళ్లి రిసెప్షన్‌కు రావాలని అహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్విటేషన్‌తో పాటు వినాయకుడి విగ్రహాన్ని కూడా ఆయనకు అందించారు. విజయ్, రష్మికల జంట ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ..

**-మొదటిపేజీ తరువాయి:** భట్టి విక్రమార్క కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహం మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. ఈ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల నేతలు కాసేపు ముచ్చటించుకున్నారు. ఈ సమావేశం పూర్తిగా మర్యాదపూర్వకంగానే జరిగిందని, ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టమవుతోంది. తన కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని చంద్రబాబును భట్టి విక్రమార్క కోరారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

**-మొదటిపేజీ తరువాయి:** నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ప్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఢిల్లీ మద్యం కేసులో కవితకు క్లీన్ చిట్.. స్పందించిన ధర్మపురి అరవింద్

**-మొదటిపేజీ తరువాయి:** ఢిల్లీ మద్యం కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు క్లీన్ చిట్ రావడంపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కవిత సహా పలువురికి ఊరట కలిగిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. సీబీఐ నమోదు చేసిన కేసును కోర్టు కొట్టివేసింది. ఈ అంశంపై ఎంపీ అరవింద్ స్పందిస్తూ, ఈ కేసులో సాక్ష్యాలు లేవని మాత్రమే కోర్టు తెలిపిందని, కానీ క్లీన్ చిట్ ఇవ్వలేదని వెల్లడించారు. కవిత ఆరోపిస్తున్నట్లుగా బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కాదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో చాలామంది చాలా రకాలుగా మాట్లాడుతుంటారని, వాటన్నింటికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. కవితకు క్లీన్ చిట్ రావడంపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూడా స్పందించారు. ఇది బీజేపీ రాజకీయ డ్రామాగా ఆయన అభివర్ణించారు. పార్టీలు, నాయకులతో అవసరం ఉంటే ఒకలా, అవసరం తీరాక మరోలా బీజేపీ వ్యవహరిస్తుందని ఆరోపించారు. శత్రువు మిత్రుడు కావొచ్చు మిత్రుడు శత్రువు కావొచ్చని విమర్శించారు.

# ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప ఆధారాలేవీ

**-మొదటిపేజీ తరువాయి:** వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్లు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

# న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

**-మొదటిపేజీ తరువాయి:** న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న ఢిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టా÷-గ్గ÷ట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.

## కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్

**-మొదటిపేజీ తరువాయి:** ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న తనను ఆరు నెలలపాటు జైల్లో పెట్టారు. ఇదంతా మోడీ అమిత్ షాల కుట్ర అని, కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయంగా తనను దెబ్బతీయడంతో పాటు 'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలుసిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. సిసోడియాపై ప్రాథమికంగా కేసు కూడా నిలబడలేదని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లను కోర్టు డిశ్చార్జ్ చేసింది. కేజ్రీవాల్‌ను సరైన ఆధారాలు లేకుండా ఇరికించారని జడ్జి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారన్న సాక్ష్యా దారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యానించింది.

# జూబ్లీహిల్స్ ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం

**-మొదటిపేజీ తరువాయి:** ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు్గ-లఓల్గ÷వర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎ÷-లాన్ చేశామని చెప్పుకొచ్చారు.్గ÷÷-లఓల్గ÷వర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7్గ÷÷-ల ఓవర్లు అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా జోయల్ డేవిస్ మాట్లాడుతూ నిర్మాణ పనులను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశామని అన్నారు. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలు శ్రీనగర్ కాలనీ, ఇంద్రానగర్ బస్తీ మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లాలని జోయల్ డేవిస్ సూచించారు. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లే వాహనాలు రోడ్ నెంబర్- 45 మీదుగా వెళ్లాలని అన్నారు. రెండున్నర నెలలపాటు బంజరాహిల్స్ రోడ్ నెంబర్-2లో పిల్లర్స్ పనులు కొనసాగుతాయిని వివరించారు. రెండున్నర నెలలపాటు కొంత ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. పరిస్థితులను బట్టి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. పీక్ అవర్స్‌లో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభమైనందున వాహనదారులు పోలీసులకు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు.

# రాజ్యసభ రేసు: తెలంగాణలో రెండో సీటుపై కాంగ్రెస్ ఉత్కంఠ

**-మొదటిపేజీ తరువాయి:** పది రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ అధిక స్థానాలు గెలుచుకోవడం ఖాయంగా కనిపిస్తుండగా, కాంగ్రెస్ పార్టీకి కేవలం ఐదు సీట్లు దక్కే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, పరిమిత సంఖ్యలో ఉన్న స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఈసారి సామాజిక సమీకరణాల కంటే, ప్రభుత్వానికి గట్టిగా గళం వినిపించే 'ఫైర్‌పవర్' ఉన్న నేతలకే పెద్దపీట వేయాలని పార్టీ అధిష్ఠానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్‌కు రెండు సీట్లు దక్కే అవకాశం ఉండటంతో ఇక్కడ పోటీ ఆసక్తికరంగా మారింది. ఒక రాజ్యసభ స్థానం గెలవాలంటే 40 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాంగ్రెస్‌కు 66 మంది సొంత ఎమ్మెల్యేలతో పాటు, ఒక లెఫ్ట్, ఏడుగురు ఎంఐఎం ఎమ్మెల్యేల మద్దతుతో బలం 74కు చేరింది. దీంతో ఒక సీటు సులభంగా గెలుచుకోనుంది. అయితే, రెండో సీటు కోసం బీఆర్ఎస్‌తో గట్టి పోటీ తప్పకపోవచ్చు. బీఆర్ఎస్‌కు 36 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 8 మంది ఉన్నారు. ఇక్కడి నుంచి సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఒక స్థానం కోసం టీఎస్ సింగ్ డియో, మోహన్ మార్కం వంటి దాదాపు 20 మంది నేతలు పోటీ పడుతున్నారు. హరియాణాలో కూడా ఒకే సీటు ఉండటంతో రాజ్ బబ్బర్, పవన్ ఖేరా, సుప్రియా శ్రీనతే వంటి వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు సీనియర్ నేత ఆనంద్ శర్మ వైపు మొగ్గు చూపుతుండగా, మాజీ సీఎం వీరభద్ర సింగ్ భార్య ప్రతిభా సింగ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్ఠానానిదే. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చించి ఈ వారాంతంలోగా అభ్యర్థుల జాబితాను ఖరారు చేసే అవకాశం ఉంది. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# సౌమ్య కుటుంబానికి విశ్రాంత ఉద్యోగుల బాసట

**-మొదటిపేజీ తరువాయి:** విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అండగా నిలిచింది. అసోసియేషన్ సభ్యులు తమ ఒక రోజు పెన్షన్ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు రూ.2.80 లక్షల చెక్కును ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సౌమ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్టకాలంలో ఉన్న ఒక సహోద్యోగి కుటుంబానికి విశ్రాంత ఉద్యోగులు తమ పెద్ద మనసుతో అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. అంకితభావంతో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం ఇప్పటికే రూ. కోటి ఆర్థిక సాయంతో పాటు, ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందని గుర్తుచేశారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఎక్సైజ్ సిబ్బంది కృషిని ప్రభుత్వం గుర్తిస్తుందని, వారికి అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీల ప్రక్రియకు మోక్షం లభించనుందని మంత్రి జూపల్లి వెల్లడించారు. వారం రోజుల్లోగా సుమారు 2,500 మంది కానిస్టేబుళ్ల బదిలీలను పూర్తి చేస్తామని, అనంతరం ఇతర హోదాల్లోని అధికారుల బదిలీలను దశలవారీగా చేపడతామని వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో చిన్నారి మృతి చెందడం పట్ల మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని, మిగిలిన వారి కోసం గాలిస్తున్నారని తెలిపారు. తెలంగాణను దేశీ, విదేశీ పర్యాటకులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నూతన పర్యాటక విధానం ద్వారా వాటర్ స్పోర్ట్స్, ఎకో, వెల్నెస్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే రహదారుల వెంట పర్యాటకులకు సమాచారం అందించే సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు ముకుంద రెడ్డి, ప్రతినిధులు విష్ణు స్వరూప్ రెడ్డి, నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సౌమ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**– ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక**



ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివిమంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు గురువులు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రహీంఖాన్ పేట అంగన్‌వాడి కేంద్రంలో యూనిఫామ్‌ల పంపిణీ





**– ఏఎల్ఎంఎస్ కమిటీ నియామకం**

**ఇల్లంతకుంట ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు యూనిఫామ్‌లను అందజేసి, అనంతరం ఏఎల్ఎంఎస్ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కముటం లావణ్య, ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు మరియు మూడేళ్ల లోపు చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తోందని తెలిపారు. చిన్నారులకు మెరుగైన విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ కముటం లావణ్యను ఏఎల్ఎంఎస్ కమిటీ చైర్మన్‌గా, అంగన్‌వాడి టీచర్ దర్శనాల స్వప్నను కన్వీనర్‌గా నియమించారు. సభ్యులుగా దొంతి ఎల్లవ్వ, దొంతి పద్మ, రాగుల శివ ప్రసన్న, ఏనుగుల సౌందర్య, కత్తి మౌనిక, ఏనుగుల రమ్య, రాగుల శ్రావ్య, సమ్మెట శ్రావ్యశ్రీలను ఎంపిక చేశారు. అంగన్‌వాడి కేంద్రాల నిర్వహణ, పౌష్టికాహార పర్యవేక్షణలో కమిటీ చురుకైన పాత్ర పోషించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పులి సంధ్య, అంగన్‌వాడి టీచర్లు దర్శనాల స్వప్న, గుంటి ఐలవ్వ, ఏఎన్ఎం స్వరూప, ఆశ కార్యకర్త ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక**



రామంతపూర్ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు రామంతపూర్ రాజేంద్రనగర్ లో పత్తి గల్లి దోమల పొగ కొట్టడం జరిగింది ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ ప్రజారోగ్య కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు రామంతపూర్ డివిజన్ ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న యువ నాయకుడు మహమ్మద్ రఫీక్‌ను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రుద్రాల నరసింహ రాజేంద్ర నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ బొక్క సురేష్ మొగిలి లింగం, ఆది నారాయణ గౌడ్ ఎండి నయీమ్ కాశమల్ల శంకర్ రాకేష్ మహేందర్ జంగయ్య శ్రీనివాస్ పప్పు గణేష్ గౌతమ్ ఎండీ షకీల్ సూరి, ఐకాన్ ఎండి మతిన్, స్వామి మధు, సుధాకర్, సాయి, బాలు, ఎండి జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి శ్రీకారం

**– పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జారె**

**అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 27, తెలంగాణ పత్రిక.**



అశ్వారావుపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా శాసనసభ్యులు జారే ఆదినారాయణ దమ్మపేట మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పూసుకుంట గ్రామంలో స్వయం సహాయక మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు ఉపాధి అవకాశాల విస్తరణకు ఈ భవనం ఉపయోగ పడుతుందని ఆయన పేర్కొన్నారు. అదే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (జీపీఎస్)కు కాంపౌండ్ వాల్ నిర్మాణం ద్వారా విద్యార్థులకు భద్రత కల్పించ బడుతుందని తెలిపారు. అనంతరం ఆర్లపెంట గ్రామంలో స్వయం సహాయక సంఘాల కమ్యూనిటీ భవనం నిర్మాణంతో పాటు టీడబ్ల్యూపీఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామీణ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల ద్వారా విద్యార్థులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే అన్నారు. పట్వారిగూడెం పంచాయతీ పరిధిలోని సుధాపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, రాచూరుపల్లి పంచాయతీ పరిధిలోని పాతలచ్చాపురం గ్రామంలో కూడా సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా గ్రామాల్లో శాశ్వత రహదారి సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా జమేదార్ బంజర పంచాయతీ పరిధిలోని గుర్వాయి గూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. పాఠశాలల భద్రత, పరిశుభ్రత మరియు విద్యార్థుల రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రోడ్లు, విద్య, తాగునీరు, కమ్యూనిటీ భవనాలు వంటి మౌలిక సదుపాయాలను దశలవారీగా ప్రతి గ్రామానికి అందిస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లిటిల్ స్కాలర్స్ గ్లామర్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్

**– ప్రిన్సిపాల్ ప్రభావతి వెంకటయ్య**




**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 27 పెబ్బేరు:**

లిటిల్ స్కాలర్స్ గ్లామర్ స్కూల్‌లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఉత్సాహ భరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల వంటకాలు, రుచికరమైన అల్పాహారాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చిన్నారుల సృజనాత్మకత, వంట నైపుణ్యాలు సందర్శకులను మెప్పించాయి. ఈ ఫెస్టివల్‌కు ముఖ్య అతిథిగా డైరెక్టర్ వెంకటయ్య హాజరై కార్యక్రమాన్ని అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభావతి వెంకటయ్య, హెచ్ఎం రామస్వామి పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించే కార్యక్రమాలను మా పాఠశాల తరచుగా నిర్వహిస్తోంది. అందులో భాగంగానే ఈరోజు ఫుడ్ ఫెస్ట్‌ను నిర్వహించాం. విద్యార్థులు ఎంతో చక్కగా, తమ ప్రతిభను ప్రతిబింబించే విధంగా రుచికరమైన అల్పాహారాలను తయారు చేసి తీసుకొచ్చారు. వారు తయారు చేసిన ప్రతి వంటకం ఎంతో రుచిగా ఉండి, ఒక్కరికి మించి ఒక్కరు ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఫుడ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేశారు.

# నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 ఫిబ్రవరి**

మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమ సింగ్ ఐఏఎస్ గారిని జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం సమన్వయం తో పనిచేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్‌కు మొక్కను అందజేశారు.

# దోమల నివారణ స్ప్రేయింగ్‌ను ప్రారంభించిన, మున్సిపల్ చైర్‌పర్సన్



**తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 27.బోధన్ మండలం:**

బోధన్ పట్టణం 6వ వార్డులోనీ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్, వార్డు కౌన్సిలర్ జహీర్ అహ్మద్, కమిషనర్, ఆధ్వర్యంలో. దోమల నివారణ కోసం స్ప్రేయింగ్‌ను ప్రారంభించారు. కార్మికులు మాలాతీయన్ ద్రావణాన్ని పిచికారీ చేసి కాలనీలోని మురికి కాలువల్లో దోమల మందు పిచుకారి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్,వార్డ్ కౌన్సిలర్, అధికారుల సిబ్బంది వార్డులో తిరిగి చేపడుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. పట్టణంలో పెరుగుతున్న దోమల సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, 6 వార్డు కౌన్సిలర్ జహీర్ అహ్మద్ , కమిషనర్ కృష్ణ యాదవ్,మున్సిపల్ సిబ్బంది, కార్మికులు, పాల్గొన్నారు.

## విలాసాగర్-1 అంగన్వాడి కేంద్రంలో అల్మక్ కమిటీ ఏర్పాటు

- సర్పంచ్ ఏనుగుల కనుకయ్య అధ్యక్షతన కమిటీ ఏర్పాటు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, తెలంగాణ పత్రిక

అంగన్వాడి కేంద్రంలో ఒకపూట సంపూర్ణ భోజనం గర్భిణీ స్త్రీలు తప్పకుండా చేయాలని, గర్భిణి బాలింతల స్థితి పెంపొందించుట కు తక్కువ బరువుతో పుట్టిన పిల్లల సంఖ్య, శిశు మరణాల సంఖ్య మొదలగు అంశాలపై 11 మందితో కూడిన అల్మక్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య మరియు ఉప సర్పంచ్ పోత్తూరీ శైలజ మరియు వార్డ్ సభ్యులు దమ్మ వెంకటరమణ, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ , ఆరోగ్య కార్యకర్త సునీత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ గొట్ల శైలజ ,ఆశ కార్యకర్తలు గాలి పెల్లి లత మరియు ముదిగంటి సుజాత, అంగన్వాడి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మునిసిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 151 కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ పూల్ సింగ్ చౌవన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన వెంటనే పూర్తి చేయాలని డిమాండ్



ఇల్లంతకుంట, ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో వివేకానంద చౌరస్తా నుంచి వంతడుపుల బైపాస్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు నెలల తరబడి సాగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని మండల మాజీ ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు సాదుల్ ఆరోపించారు.పనులు ప్రారంభించి చాలా కాలం గడిచినా పూర్తి చేయకపోవడం వల్ల రహదారి ఒక వైపున ఇసుక, కంకర పేరుకుపోయి వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోందన్నారు. దీంతో వాహనాలు ఒకే వైపుగా ఎదురెదురుగా ప్రయాణించాల్సి వస్తూ ప్రమాదాలకు దారి తీస్తున్నాయని తెలిపారు.కరీంనగర్ నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు, ఇతర భారీ వాహనాలు మూలమలుపుల వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఈ మార్గం గుండా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, బ్యాంకు సిబ్బంది రాకపోకలు సాగిస్తుండగా, సిరిసిల్ల మరియు కరీంనగర్ జిల్లాలకు అనుసంధానమైన ప్రధాన రహదారి ఇంత నిర్లక్ష్యంగా ఉండటంఆశ్చర్యకరమన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేసి, ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించాలని కోరారు.

## ఊర్కొండ పేటలో మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

- పాల్గొన్న గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు

ఊర్కొండ ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామంలో శుక్రవారం మహిళా సంఘం భవన నిర్మాణానికి ఘనంగా భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై, శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ.. “మహిళా సంఘాల సభ్యులు తమ సమావేశాలను మరియు ఇతర కార్యకలాపాలను సొంత భవనంలో నిర్వహించుకోవడం వల్ల వారి ఆర్థిక, సామాజిక సాధికారత మరింత మెరుగుపడుతుంది. గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని, ఈ భవనం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, నియోజకవర్గ శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి సహకారంతో ఊర్కొండపేట గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ మహేందర్, పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐతో నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలకు బాటలు

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు రాజేంద్ర కుమార్ పాత్రో

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక



కృత్రిమ మేధస్సు (ఏఐ) తరచుగా ఉద్యోగాలను పునర్నిర్మించే విఘాతకరమైన శక్తిగా పరిగణిస్తున్నప్పటికీ, ఇది ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధికి కొత్త అవకాశాలను కూడా తెరుస్తుందని హైదరాబాదులో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ గ్లోబల్ డెలివరీ హెడ్ రాజేంద్ర కుమార్ పాత్రో అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ‘ఏరోస్పేస్ పరిశ్రమ పురోగతి, ధోరణి, ఉద్భవిస్తున్న అవకాశాలు’ అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తన ప్రసంగంలో, వర్ధమాన ఏరోస్పేస్ ఇంజనీర్లు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ ను స్వీకరించాలని పాత్రో ప్రోత్సహించారు. సరైన సాధనాలు, పరిణతితో కూడిన విద్యార్థులు ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ వర్క్ ఫ్లోలను గణనీయంగా మెరుగు పరచడానికి ఏఐని ఉపయోగించుకోగలరని చెప్పారు. ఏఐ ప్రాథమికంగా సీఏడీ నమూనాల సృష్టిని మార్చగలదా అనే ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నాయన్నారు. వాణిజ్య విమానాల పరిణామం, ప్రస్తుత వాతావరణం, భవిష్యత్తు పోకడలు, కీలక సవాళ్లు వంటి అంశాలపై పాత్రో మాట్లాడుతూ ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమపై లోతైన అవగాహనను కల్పించారు. విమాన ఇంజిన్లు, నిర్మాణాలు, వ్యవస్థలు, ఇంటీరియర్స్, ఏవియానిక్స్, నిర్వహణ, మరమ్మతు, ఓవర్ హాల్ (ఎంఆర్వో) వంటి ప్రధాన రంగాల గురించి ఆయన చర్చించారు. భారతదేశంలో పెరుగుతున్న విమానయాన రంగాన్ని ప్రస్తావిస్తూ, 2030 నాటికి మనదేశంలోని విమానాల సంఖ్య రెట్టింపు కావచ్చని ఆయన జోస్యం చెప్పారు. దేశవ్యాప్తంగా విస్తరించిన ఎంఆర్వో సామర్థ్యాలకు బలమైన డిమాండ్ ఏర్పడుతుందని పాత్రో అంచనా వేశారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, కోర్ ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని ప్రోగ్రామింగ్, ఆటోమేషన్ నైపుణ్యాలు, ఏఐ సాధనాల పరిచయంతో కలపడం యొక్క ప్రాముఖ్యతను సైయంట్ ఉపాధ్యక్షుడు నొక్కి చెప్పారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించాలని విద్యా సంస్థలకు ఆయన సూచించారు. చదువుకుంటున్న సమయంలోనే విద్యార్థులు అర్థవంతమైన పారిశ్రామిక శిక్షణను కూడా పొందాలని ప్రోత్సహించారు. తొలుత, గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ స్వాగతోపన్యాసం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి కిషోర్ జుజ్జువరపు కార్యక్రమ సమన్వయంతో పాటు వందన సమర్పణ కూడా చేశారు. ఈ ఆతిథ్య ఉపన్యాసం విలువైన పరిశ్రమ అంతర్దృష్టులను అందించడమే గాక, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ రంగంలో ఉద్భవిస్తున్న అవకాశాల కోసం సిద్ధం కావడానికి విద్యార్థులను ప్రేరేపించింది.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు





- వీరారెడ్డిపల్లిలో 25 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామ పరిధిలోని మొల్లగూడెం మండల ప్రాథమిక పాఠశాల లో 10 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, వీరారెడ్డి పల్లి నుండి ముళ్ళగూడెం వరకు 15 లక్షల రూపాయలతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శుక్రవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు తీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుర్గా నర్సింగరావు, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శారద, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయిస్తే.. విజయం తథ్యం..





- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పదవ తరగతి విద్యార్థులకు సొంత నిధులతో పరీక్ష సామాగ్రి పంపిణీ

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక

పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికాబద్ధంగా చదివితే అద్భుత ఫలితాలు సాధించవచ్చని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి జి.ఎస్.ఎన్ ఫంక్షన్ హాల్ లో గుమ్మడిదల, జిన్నారం, బొల్లారం ప్రాంతాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస తరగతులను శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని అన్నారు. ఈ సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. చదువుతో పాటు క్రమశిక్షణ కూడా అత్యంత ముఖ్యమని, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇవి ఎంతో దోహదపడతాయని చెప్పారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శారద, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఏజాజ్ అహ్మద్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు తక్కువ ఫీజుతో కార్పొరేట్ వైద్యం అందించాలి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ : ఫిబ్రవరి 27(తెలంగాణ పత్రిక)**

కోదాడ గ్రామీణ పట్టణ నిరుపేద ప్రజలకు హాస్పటల్ యాజమాన్యం తక్కువ ఫీజుతో కార్పొరేట్ వైద్యం అందించాలని కోదాడ శాసనసభ్యురాలు నలమాక పద్మావతి రెడ్డి ,ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు అన్నారు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ నారాయణ శుక్రవారము వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ,మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఫీజుతో నాణ్యమైన వైద్యం అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. వైద్యో నారాయణో హరి అనే సూక్తిని స్మరిస్తూ, వైద్యాన్ని కేవలం వ్యాపారంగా చూడకుండా సామాజిక దృక్పథంతో రోగులకు సేవలు అందించాలన్నారు కోదాడలో వైద్య సేవలు అందించేందుకు హాస్పటల్ ప్రారంభించిన నిర్వాహకులను ఆమె అభినందించారు హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కొల్లు కార్తీక్ , కొల్లు శారద శ్రీనివాస్ వైద్యులు కోదాడ మున్సిపల్ 30వ వార్డు కౌన్సిలర్ కారంగుల ఉమా అంజన్న గౌడ్ చిలుకూరు



గ్రామపంచాయతీ సర్పంచ్ కొళ్ళు పుల్లమ్మ నాగయ్య, కోదాడ పట్టణ వైద్యులు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అమ్మ కడసారి చూపుతో కన్నీటి పర్యంతమైన వృద్ధులు

**– అశ్వారావుపేట అమ్మ సేవా సదన్ నిర్వాహకురాలు కూరపాటి అనసూయకు భావోద్వేగ వీడ్కోలు**

**అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 27, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేటలోని అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కూరపాటి అనసూయ అనారోగ్యంతో మృతిచెందడంతో ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆమెకు చివరి వీడ్కోలు పలికేందుకు అంతిమయాత్రను ఆశ్రమం వద్దకు తీసుకురాగా హృదయ విదారక దృశ్యాలు చోటుచేసుకున్నాయి. అప్పటికే కడసారి చూపు కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు ఆమె భౌతిక కాయాన్ని చూసి కన్నీరు ఆపుకోలేక విలపించారు. తమకు తల్లి లాంటి ఆదరణ ఇచ్చిన వ్యక్తిని కోల్పోయామని భావోద్వేగంతో స్పందించారు. “మాకు ఇక ఎవరు దిక్కుడ మా ఆకలి, మా బాధలను తనవిగా భావించి చూసుకున్నది ఆమె” అంటూ వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ సేవా సదన్ ద్వారా ఎన్నో సంవత్సరాలుగా నిరాశ్రయ వృద్ధులకు ఆశ్రయం, ఆహారం, ఆదరణ అందిస్తూ కూరపాటి అనసూయ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆశ్రమాన్ని కొనసాగిస్తూ వృద్ధుల సంక్షేమాన్ని తన జీవిత



ధ్యేయంగా మార్చుకున్నారని స్థానికులు తెలిపారు. ఆమె మరణ వార్తతో స్థానిక ప్రజలు, సేవా సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు ఆశ్రమానికి చేరుకుని నివాళులు అర్పించారు. వృద్ధుల పట్ల ఆమె చూపిన మానవత్వం, సేవాభావం చిరస్థాయిగా నిలిచిపోతుందని పలువురు పేర్కొన్నారు.

# ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారు

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక:**

ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంగం ఆధ్వర్యంలో సిబ్బందికి ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది నిరంతరం ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తుంటారని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా రక్తపోటు, షుగర్, హీమోగ్లోబిన్, బరువు, తదితర సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షల ద్వారా ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి వచ్చే నెలల్లో స్పెసలిస్ట్ వైద్యులచే మెగా వైద్య క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. సిబ్బంది ప్రతి 6 నెలలకు ఒకసారి తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సిబ్బందే సమర్థవంతమైన పరిపాలనకు బలమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్పి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టిజిఓ కార్యదర్శి సునీల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్



మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు డా మాధుసూదన్, బాబూరావు, డా కుమారస్వామి, ఫణి కుమార్, డా వెంకన్న, సంతోష్, శ్రీనివాసరావు, రాధిక, స్వాతి టీజీఓ ప్రతినిధులు, టీఎన్జీవో అధ్యక్షులు బూరుగు రవి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకరయ్య, వైద్య బృందం మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**– గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 27, తెలంగాణ పత్రిక.**

అన్నపరెడ్డిపల్లి మండల కేంద్రంలో శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ గోడపత్రికను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆవిష్కరించి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాలు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలు భక్తుల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సాంప్రదాయాలను, సంస్కృతిని కొనసాగించే ముఖ్యమైన వేడుకలని అన్నారు. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు దేవస్థాన కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో దేవస్థానం మేనేజర్ శ్రీ పాకాల వెంకటరమణ , శివాలయ చైర్మన్ శ్రీ మల్లెల నరసింహారావు , ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు , సీనియర్ అసిస్టెంట్ వుండతానేని రామారావు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల



సందర్భంగా ప్రత్యేక పూజలు, వాహన సేవలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# మల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భూమి పూజ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక**

మల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈటల రాజేందర్ బండారి లక్ష్మారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధే సమాజ పురోగతికి మూలాధారం అని పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు విద్యార్థులకు మెరుగైన వాతావరణంలో విద్య అందించాలనే లక్ష్యంతో ఈ నిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి టెక్నిప్పఎంసీ సంస్థ స్పాన్సర్గా వ్యవహరించగా, హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ భాగస్వామిగా ఉంది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాస్ రెడ్డి మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ప్రభుదాస్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కమిషనర్ ను కలిసిన జగిత్యాల అర్బన్ కాలనీ వాసులు



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 27**

జగిత్యాల అర్బన్ కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ స్పందనను కలిసి వినతి పత్రం అందించారు. తాగు నీరు,డ్రైనేజ్ లు శుభ్రం చేయడం,రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోవడం,వీధి దీపాలు వంటి ఇబ్బందుల గురించి విన్నవించారు. స్పందించిన కమిషనర్ ఉన్నతాధికారులకు కాలనీవాసులు లేవనెత్తిన సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల అర్బన్ కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ స్పందన కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వామి,ఖలీల్, వేణు, జగదీష్,చంద్రయ్య,గంగాధర్,జావిద్,సంధ్య,స్వరూప,రాధ,లక్ష్మి లత, ఎంకవ్వ, నఫీస్,అప్సర,మల్లమ్మ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.



**కోదాడ : ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక)**

కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధి పనుల సమస్యలపై కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు శుక్రవారం సూర్యాపేట లో కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. సూర్యాపేట జిల్లా లో పేరున్న మున్సిపాలిటీ కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో ఉన్న పలు సమస్యలను పనుల గురించి వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్నేని వెంకట రత్నం బాబు ఉన్నారు.

## 15వార్డు కాకతీయకాలనీలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్..



**జయ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక :**

భూపాల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 15వార్డు కాకతీయకాలనీ కౌన్సిలర్ వైస్ చైర్మన్అంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. కాకతీయ కాలనీ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కావలసిన మందులను తీసుకోవడం జరిగింది. డాక్టర్ రోహిణి అంబాల శ్రీనివాస్ కాలనీ వాసుల కు ఇలాంటి మంచి పనులు మరియు ప్రజలకు అవసరం ఉన్న మెడికల్ కుసంబందించిన క్యాంప్లు ఇంకా పెట్టాలని కోరు కుంటున్నారు. కాలనీ ప్రజలు అంబల శ్రీనివాస్కు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిజేశారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన



**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక**

రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన అవసరమని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో “అరైవ్ అలైవ్” కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఫెన్సివ్ డ్రైవింగ్పై విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు వివరించారు. జెబ్రా క్రాసింగ్ వినియోగించడం, ట్రాఫిక్ సంకేతాలు పాటించడం, హెల్మెట్సీట్ బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం అవసరమని సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో ఇంగ్లీష్ పేపర్-I పరీక్ష నిర్వహణ

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 27

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల భాగంగా శుక్రవారం నిర్వహించిన ఇంగ్లీష్ పేపర్–I పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. జనరల్ విభాగంలో 7,612 మంది, వృత్తి విద్య విభాగంలో 1,872 మంది కలిపి మొత్తం 9,484 మంది విద్యార్థులు ఉండగా, అందులో జనరల్ విభాగంలో 7,365 మంది, వృత్తి విద్య విభాగంలో 1,677 మంది కలిపి మొత్తం 9,042 మంది విద్యార్థులు హాజరైనట్లు వివరించారు. జనరల్ విభాగంలో 247 మంది, వృత్తి విద్య విభాగంలో 195 మంది కలిపి మొత్తం 442 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాలలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. ప్రశ్నాపత్రాల పంపిణీ, పర్యవేక్షణ, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు.

## కుస్తీ పోటీలకు బందోబస్తు ఏర్పాటు చేయాలని టౌన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణకు వినతిపత్రం ఇచ్చిన వార్డు కౌన్సిలర్ అశోక్ రెడ్డి..



తెలంగాణ పత్రిక భోదన్ మండలం ఫిబ్రవరి 27..

బోధన పట్టణంలోని 15వ వార్డు పరిధిలో పులి పండుగ సందర్భంగా కుస్తీ పోటీలలో ఇస్తున్నట్లు 15వ వార్డు కౌన్సిలర్ అశోక్ రెడ్డి తెలిపారు వచ్చేనెల మూడవ తేదీన నిర్వహించే కృత్తిపోటులకు బంధం వస్తువు నిర్వహించాలని పట్టణ సిఐ వెంకట్ నారాయణకు ఆయన వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అశోక్ రెడ్డి గుమ్మల శంకర్ జల్లా బీములు శంకర్ బీర్కూరు బుజ్జి రుద్ర సత్యనారాయణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల పై వివాదం



కామారెడ్డి, ఫిబ్రవరి 27 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం పరిధిలోని గుండారం గ్రామం లో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్లు పథకం కేటాయింపుల విషయంలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి కేటాయించిన ఇండ్లలో అనర్హులైన వ్యక్తులకు ప్రయోజనం కల్పిస్తున్నారని, నిజమైన లబ్ధిదారులను పక్కన పెడుతున్నారని బాధితులు వాపోతున్నారు. ఈ విషయమై గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇంకా ఫిర్యాదులను పరిశీలించకుండా కేటాయింపులను సమర్థించే విధంగా స్పందిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాలు కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్ష్యానికి విరుద్ధంగా మారుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన అర్హులైన పేద కుటుంబాలకు ఇండ్లు అందేలా పారదర్శక విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గుండారం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని, వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

## టి ఆర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 27



11వ వార్డు టిఆర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో సిబి ఈవెంట్లో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం,నెలవారి ఈసిసిఈ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వార్డ్ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా ప్రభుత్వం అందించే సేవలను లబ్ధిదారులైన ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని తెలియ జేసారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో గల సమస్యల పట్ల కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ నరేందర్,జవాన్ రవి, అంగన్వాడి టీచర్ వనిత, ఆయా మౌనిక, పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# టి జి ఆయిల్ ఫెడ్ సహకారంతో మినీ వాటర్ ప్లాంట్ ప్రారంభం

- గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేట, ఫిబ్రవరి 27, తెలంగాణ పత్రిక.

గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో టీజి ఆయిల్ ఫెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన మినీ వాటర్ ప్లాంటును శాసనసభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సిద్దిన రాధా చలపతిరావు, ఉప సర్పంచ్ కూకలకుంట కోనేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శుద్ధమైన తాగునీరు అత్యంత అవసరమని పేర్కొన్నారు. మినీ వాటర్ ప్లాంట్ ద్వారా గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని, రావు గంగాధర్ రావు ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు రావు పండు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి




జెపి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుద్ధ రాజు, కారుమంచి పుల్లయ్య, కారుమంచి చిన్న పుల్లయ్య, జె. ప్రశాంత్, కారుమంచి శ్రీకాంత్, ఎల్కే వెంకన్న, రావూరి నాగరాజు, దాట్ల మహేష్, దాట్ల అశోక్, పంచాయతీ కార్యదర్శి దుర్గారావు, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు వేదికగా ఫుడ్ ఫెస్ట్ సైన్స్ ఫెయిర్ విజయవంతం

- లిటిల్స్ స్కాలర్ గ్లామర్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రభావతి వెంకటయ్య

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేరు, ఫిబ్రవరి 27:

పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఉన్న లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్‌లో శుక్రవారం రోజు ఫుడ్ ఫెస్ట్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ప్రతిభతో కళకళలాడింది. ఉదయం నిర్వహించిన ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుతూ రకరకాల రుచికరమైన వంటకాలను స్వయంగా తయారు చేసి తీసుకొచ్చారు. చెఫ్ దుస్తులు ధరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో నిలబడి, ఆయా వంటకాలు తయారు చేసే విధానం, వాటిలో ఉండే పోషక విలువలు,ఆరోగ్య ప్రయోజనాలను సందర్శకులకు వివరించారు. చిన్నారుల ఆత్మవిశ్వాసం, వంట నైపుణ్యం అక్కడికి వచ్చిన తల్లిదండ్రులు, అతిథులను ఆకట్టుకుంది. మధ్యాహ్నం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలను ప్రదర్శించారు. ముఖ్యంగా సౌర వ్యవస్థ, చంద్రయాన్–3, శ్వాసక్రియ వ్యవస్థ, కిడ్నీల పనితీరు, విసర్జన వ్యవస్థ, గుండె వ్యవస్థ పనితీరు, షుగర్, బీపీ చెకింగ్ విధానం, న్యూటన్ మూడవ గమన నియమం, వాటర్ సైకిల్, ట్రాఫిక్ లైట్ సిస్టమ్, స్పీడ్ బ్రేకర్ లైటింగ్, పవన విద్యుత్తు ఉత్పత్తి వంటి అంశాలపై రూపొందించిన మోడళ్లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రాజెక్టుల వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలను స్పష్టంగా వివరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి. రామస్వామి, ప్రిన్సిపాల్ బి.ప్రభావతి, ప్రధాన సలహాదారు వెంకటయ్య హాజరై విద్యార్థుల స్టాళ్లను సందర్శించి అభినందించారు. అలాగే తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, పాఠశాల అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. ఈ




సందర్భంగా ప్రిన్సిపాల్ బి.ప్రభావతి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాత్మకంగా నేర్చుకుంటే విషయాలు సులభంగా అర్థమవుతాయని అన్నారు.భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఆసక్తి, క్రమశిక్షణ, పరిశీలన శక్తి అవసరమని సూచించారు. ఉపాధ్యాయులు కూడా బట్టి విధానానికి బదులు అనుభవాత్మక బోధనపై దృష్టి పెట్టాలని ఆమె ఉపదేశించారు. మొత్తానికి ఫుడ్ ఫెస్ట్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచి, తల్లిదండ్రులు, అతిథుల ప్రశంసలు అందుకున్నాయి. పాఠశాల యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# రైతులకు రైతు బంధు వెంటనే విడుదల చేయాలి

- బిఆర్ఎస్ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 27

శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ మాట్లాడుతూ రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాసంగి వరి నాట్లు పూర్తి అయి రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేయడంలో జాప్యం చేయడం తగదని అన్నారు.మున్సిపల్ ఎన్నికలు అనంతరం రైతుబంధు ఇస్తామని హడావిడిగా ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు మాట నిలబెట్టుకోలేదన్నారు.మొదట డిసెంబర్ ఆపై సంక్రాంతి ఇప్పుడు మార్చి అంటూ రైతుబంధును వాయిదా వేస్తూ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని విమర్శించారు.రైతు బంధు చెల్లించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయరని పేర్కొన్నారు.పంచాయతీ ఎన్నికల్లో రైతుల ఓట్ల కోసం ఒకసారి మాత్రమే రైతుబంధు ఇచ్చి ఆ తర్వాత సహకార ఎన్నికలను కూడా రద్దు చేయడం వెనక రైతుబంధు ఇవ్వాలనే ఉద్దేశం లేదనే ఆరోపించారు.రైతుబంధును కేవలం ఎన్నికల ఎరగా వాడుతున్నారని రైతులు తెలంగాణ ప్రజానీకం భావిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాల న్నారు. రైతుల పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని 2 లక్షల రుణమాఫీ సైతం పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రైతులను కూడగట్టి పోరాటాన్ని చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి ,రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు.



# ఖరీదైపోతున్న సమాచార హక్కు చట్టం

- కొండాపూర్ పంచాయతీ పౌర సమాచార అధికారి వింత ధోరణి!

కామారెడ్డి, ఫిబ్రవరి 27 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి )


ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం క్షేత్రస్థాయిలో అపహాస్యమవుతోంది. సామాన్యుడికి ఆయుధంగా ఉండాల్సిన ఈ చట్టం అధికారుల నిర్లక్ష్యం వల్ల సామాన్యులకు భారంగా మారుతోంది. తాజాగా కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీలో వెలుగుచూసిన ఉదంతం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.

**అడిగింది సమాచారం.. చెప్పింది అక్షరాలా రూ. 42,520/-**

కొండాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన అభివృద్ధి ఖర్చుల వివరాలను కోరుతూ కామారెడ్డికి చెందిన ఐలేని రాజు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం నిర్ణీత రుసుము తీసుకుని సమాచారం ఇవ్వాల్సిన పంచాయతీ కార్యదర్శి, ఊహించని విధంగా 42,520/- రూపాయలు చెల్లించాలని తెల్ల కాగితం మీద రాసి ఇవ్వడం విస్మయానికి గురిచేస్తోంది అని తెలిపారు. పౌర సమాచార అధికారి ప్రకారం దాదాపు ఎన్ని పేజీలు అవుతాయో కూడా కనీసం లేఖలో పొందుపరచలేదు. బాధితుడు మాట్లాడుతూ తాను అడిగిన సమాచారం కేవలం దాదాపు 200 పేజీల వరకు మాత్రమే ఉంటుందని, కానీ అధికారి ఏ ప్రాతిపదికన ఇంత భారీ మొత్తాన్ని కోరారో అర్థం కావడం లేదని రాజు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుదారుడు దరఖాస్తు చేసుకున్న తర్వాత పౌర సమాచార అధికారి కొన్ని నియమ నిబంధన పాటించాలి కానీ ఇక్కడ పౌర సమాచార అధికారి పూర్తిగా నియమావళి ఉల్లంఘన జరిపారు అని పేర్కొన్నాడు. పౌర సమాచార అధికారి ఇచ్చిన సమాధాన పత్రంపై కనీసం గ్రామ పంచాయతీ అధికారిక స్టాంపు గానీ, లేఖ సంఖ్య గానీ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా కనిపిస్తోంది.

**తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనా...**

సాధారణంగా భారీ మొత్తంలో నగదు డిమాండ్ చేస్తే సామాన్యులు భయపడి వెనక్కి తగ్గుతారనే ఉద్దేశంతోనే ఇలాంటి “అధిక ధరల“ ఎత్తుగడలు వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి పనుల్లో జరిగిన అవకతవకలు ఎక్కడ బయట పడతాయోనన్న భయంతోనే సమాచారాన్ని దాచే ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. “అధికారులు ఎంతలా తప్పుదోవ పట్టించినా ప్రజా ప్రయోజనం కోసం, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి యువకుడు ముందుకు రావాలి. నిధులు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.“ అని ఐలేని రాజు, RTI దరఖాస్తుదారుడు పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్న ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పారదర్శకత లోపించిన చోట అవినీతి వేళ్లూనుకుంటుందని కొండాపూర్ పంచాయతీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ పనులు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- కునారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బీ) అప్రోచ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలి.

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి-27 ( తెలంగాణ పత్రిక )

కూనరం రైల్వే ఓవర్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత శాఖకు బదలాయించామని, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని అన్నారు. అండర్ పాస్ పనులు నెల రోజుల లోపు పూర్తి చేయాలని, ఆర్.ఓ.బి పూర్తయ్యే లోపు అప్రోచ్ రోడ్డును కూడా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని రైల్వే శాఖ అధికారులను,



ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్ &బీ భావ్‌సింగ్,పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణం కోసం భూమి పూజా కార్యక్రమం

హుజురాబాద్ ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక)

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల జమ్మికుంటలో నూతన భవన నిర్మాణం కొరకు భూమి పూజాకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ములుగు ప్రశాంత్ (దిలీప్) మున్సిపల్ చైర్మన్ జమ్మికుంట ముఖ్యఅతిథిగా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి జావేద్, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్,దిడ్డి కోమల ( రాము) ఒగ్గు రమేష్ ,కొలుగూరి సురేష్, చింతల శ్రీనివాస్, కొలకాని రాజకుమారి, రాజు, గుర్రం కావ్య , పరశురాములు, శ్రీ సరస్వతీ విద్యాపీఠ జిల్లా కార్యదర్శి తేల్ల రాజమౌళి, ప్రముఖ నేత్రవైద్య నిపులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస రెడ్డి, డా ముక్క రాజేశ్వరయ్య ,పాఠశాల వ్యవస్థాపక ప్రధానాచార్యులు పూజారి సాంబయ్య, సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి ఉపాధ్యక్షులు పాకాల రవీందర్ రెడ్డి,కార్యదర్శి దాసరి రవీందర్,మామిడి ఐలయ్య , సభ్యులు బుర్ర శివయ్య ,శ్రీమన్నారాయణ,కేతిపల్లి మాధవ రెడ్డి,దొంతుల రాజకుమార్,రావికంటి నీలకంఠం, గార్రెపల్లి నిరుపమ, పాఠశాల ప్రధానాచార్యుల,గుడి కందుల



సుదర్శన్, పూర్వవిద్యార్థులు పూర్వాచార్యులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆచార్యులు పాల్గొన్నారు. ఈ భూమి పూజా కార్యక్రమం పురోహితులు ఎలుపాక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో జరిగింది.

# ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక )

జహీరాబాద్ ఆదర్శనగర్ కాలనీ డా సిద్దం ఉజ్వల్ రెడ్డి నివాసంలో శుక్రవారం జహీరాబాద్ పట్టణం మాణిక్ ప్రభు వీధికి చెందిన భాను ప్రకాష్ యాభై వేలు( 50,000)రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్(సీఎంఆర్ ఎఫ్ ) చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డా సిద్దం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు



దామోదర రాజనర్సింహ కి సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి డా.సిద్దం ఉజ్వల్ రెడ్డి చెక్కులు పొందిన లబ్దిదారుడు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి పట్లోళ్ళ శ్రీకాంత్ రెడ్డి దశరథ్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు





- సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను సన్మానించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి-27 ( తెలంగాణ పత్రిక )

సీఎం కప్ 2026 రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షప్రత్యేక అభినందనలు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సీఎంకప్ రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా నుంచి వెళ్లిన 22 మంది విద్యార్థులు 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 10 కంచు పతకాలు గెలుచుకున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, పేట ప్రెసిడెంట్ సురేందర్, పేట రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభరాణి, ఆర్చరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్, వివిధ క్రీడల కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు అవకాశం కల్పించాలి

- కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ ఖన్నా

జగిత్యాల, ఫిబ్రవరి 27, (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన కాంగ్రెస్ సేవాదళ్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, పార్టీ విజయాలలో కీలక పాత్ర పోషిస్తున్నదని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ ఖన్నా తెలిపారు. సేవాదళ్ కార్యకర్తల కృషిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వపరంగా నియమించే నామినేటెడ్ పదవులలో సేవాదళ్ కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పిస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే విధంగా సేవాదళ్ కార్యకర్తలకు అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల పట్టణంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యత్వాలు మరియు ఇతర నామినేటెడ్ పదవులలో సేవాదళ్ కార్యకర్తలకు అవకాశం కల్పించే విధంగా సహకరించాలని జగిత్యాల శాసనసభ్యులు డా.డాక్టర్ సంజయ్ కుమార్ మరియు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో ద్యావనపల్లి



రాజేందర్, భోగ నాగభూషణం, ఉషోకోల గంగాధర్, కమటాల జగదీశ్వర్, రాహుల్, వాజీద్, అఫ్రోజ్, షాకీర్, రనవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు

- జిల్లా ఎఎస్పీ డాక్టర్ జానకి షర్మిల




ముధోల్: 27 ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో, హెవీ వెహికల్ డ్రైవర్లకు కంటి పరీక్షలను నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ముధోల్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ హాజరై మాట్లాడారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీస్ శాఖ డ్రైవర్లకు కంటి పరీక్షల కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా యాక్సిడెంట్లు జరిగిన దాంట్లో చూపు ఎఫెక్ట్ వల్ల ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరగాయన్నారు. వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు దూరం నుండి వచ్చే వాహనాలు సరిగా కనబడకపోవడం కంటి కంటి సమస్యలు ఉండడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా ముధోల్,బాసర,తానూర్, లోకేశ్వరం, భైంసా, మండలాల నుండి వచ్చిన డ్రైవర్లకు కంటి వైద్య నిపుణులచే పరీక్షలను నిర్వహించి కళ్ల అద్దాలను ఉచితంగా అందజేశారు. వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్పి కోరారు. అంతకుముందు పోలీస్ స్టేషన్ వచ్చిన ఎస్పీని భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా,ముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఎస్సైలు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షబానా ఎజాజోద్దీన్,ముధోల్,తానూర్, లోకేశ్వరం ఎస్సైలు బిట్ల పెర్సీస్, జుబేర్, అశోక్, ముధోల్ ఎల్వి ప్రసాద్ కంటి వైద్యులు శ్రీ శ్వేత, అనిరుధ్, కంటి ఆసుపత్రి అడ్మినిస్ట్రేట్ దయాల్ సందీప్ రావు, సెంటర్ అడ్మిన్ శ్రీ కాంత్, ఆస్పత్రి సిబ్బంది ఓం ప్రకాష్, సాయన్న,విశ్వనాథ్, రాజకుమార్, గణేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖను భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- ధరణి పేరుతో కెసిఆర్ కుటుంబం దోచుకున్నది
- పదేండ్లు పట్టించుకోని హరీష్ రావుకు తహశీల్దార్ కార్యాలయంలో డ్రామాలు
- డిసీసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27(తెలంగాణ పత్రిక) :

బీఆర్ఎస్ పాలనలోనే రెవెన్యూ వ్యవస్థలో భారీగా అవినీతి, అక్రమాలు జరిగాయని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసంనాగరాజు యాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే హరీశ్రవు ఏనాడు తహశీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేయలేదని, అధికారం పోయాక తనిఖీలు చేపట్టడం సిగ్గు చేటన్నారు. సాదా బైనామా దరఖాస్తులు బీఆర్ఎస్ పాలనలోనే పెండింగ్లో ఉన్నాయన్నారు. ధరణీ పేరుతో కెసిఆర్ కుటుంబం , బీఆర్ఎస్ నేతలు పేదల భూములు లాక్కొని ,కోట్ల రూపాయల అవినీతి చేశారన్నారు .కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి అక్రమాలను సరి చేసి భూభారతిగా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తుందని అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు, యూత్ కాంగ్రేస్ అసెంబ్లీ మాజీ కార్యదర్శి కల్లూరి నర్సింలు , నాయకులు కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి మహేందర్ రెడ్డి , కోరిమి రాజు , ఒగ్గు కిసాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన బాలాజీ వస్త్ర వ్యాపార సంఘం



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 27:

పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్‌ను పెబ్బేరు బాలాజీ వస్త్ర వ్యాపారులు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధి, వ్యాపారులకు అందిస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతగా సంఘం తరపున ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు చైర్మన్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దేవరశెట్టి శంకర్, బుచ్చిబాబు, ఈశ్వరయ్య, ఆనంద్, సుధాకర్, రమేష్, మహేష్, కాసిం, జానకి రాముడు, శ్రీను, వెంకటేష్, గోవిందు, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణపై మున్సిపాలిటీ దృష్టి వార్డుల వారీగా ఫాగింగ్

- హైపోక్లోరైట్ పిచికారీ, యాంటీ లార్వా చర్యలు వేగవంతం
- పెబ్బేరు మున్సిపాలిటీలో ప్రతి ఫ్రై డే 'డ్రై డే'
- పెబ్బేరు పట్టణ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్





తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా, ఫిబ్రవరి 27:

పెబ్బేరు పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణకు మున్సిపాలిటీ ముమ్మర చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం 5వ వార్డులో వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి శివ, తాటికొండ కృష్ణ, జములమ్మ, మున్సిపల్ కమిషనర్ కాజా అరుపుద్దీన్‌తో కలిసి ఆయన దోమల నివారణ మందు పిచికారీ (ఫాగింగ్) కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా, వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలుగా పట్టణంలోని అన్ని వార్డుల్లో హైపోక్లోరైట్ ద్రావణం పిచికారీ చేయడంతో పాటు డ్రెయినేజీల్లో యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వీధిలో సాయంత్రం వేళల్లో ఫాగింగ్ యంత్రాల ద్వారా పొగ వదిలేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించాలని, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్‌స్పెక్టర్లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 13న పటాన్చెరులో.. ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు..

- 27 సంవత్సరాలుగా ప్రతి ఏటా ఇఫ్తార్ విందు





పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక

రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని వచ్చే నెల మార్చి 13వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మతపెద్దల సూచనలకు అనుగుణంగా మార్చి 13వ తేదీన ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరూ భారీ సంఖ్యలో విందుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. గత 27వ సంవత్సరాలుగా రంజాన్ పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత అందించడంతోపాటు.. సొంత నిధులతో మసీదులు, ఆశిర్ఖానాలు నిర్మించి వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపాడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలి





- భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక :

వాహన దారులు హెల్మెట్ మంచి వాహనాలను నడపాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. జిల్లాలోని గణపురం మండల కేంద్రంలోశుక్రవారం గణపురం పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ భూపాలపల్లి కమిటి, చక్రవర్తి హాస్పిటల్ హనుమకొండ సౌజన్యంతో జరిగే కార్యక్రమానికి శ్రీకాంత్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ దరించకుండా వాహన దారులు నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్ని నియమ, నిబంధనలు విధించినా ప్రజలు వాటిని కచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ఉందని అపుడే ప్రమాదాలు నివారించగలమని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు వాహన రిజిస్ట్రేషన్, చిల్డ్రెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలన్నారు. మరియు హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేయాలని పోలీసులకు సూచించారు. ప్రాణం పోయిన తర్వాత బాధపడినా ఉపయోగం లేదని, ముందస్తు జాగ్రత్తలే ప్రాణాలను కాపాడుతాయని తెలిపారు. వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చునేవారు కూడా విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎక్కడైనా వాహనాలు పట్టుకున్నప్పుడు తన పేరు చెప్పినా విడిచిపెట్టవద్దని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. సింగరేణి, ఎ ఎం ఆర్, జెన్కో, మెగా తదితర సంస్థల ద్వారా మరిన్ని హెల్మెట్లు పంపిణీ చేయాలని కోరారు. చక్రవర్తి హాస్పిటల్ అధినేత డా తరుణ్ రెడ్డి 200 హెల్మెట్స్ వితరణ చేయాలని కోరగా ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేశారు. వ్యాపారవేత్తలు హెల్మెట్స్ వితరణ చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జనవరి మాసం మొత్తం రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించడం అత్యంత ముఖ్యమని, ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్ అనే సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఒక వ్యక్తి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం మొత్తం తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. వేగ నియంత్రణ పాటించాలని, చలానా వేస్తారనే భయంతో కాకుండా ప్రాణ భద్రత కోసం హెల్మెట్ ధరించాలన్నారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించని వారికి పెట్రోల్ బంకుల్లో ఇంధనం ఇవ్వకూడదని సూచించారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 6500 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించినట్లు తెలిపారు. రహదారి భద్రతను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. జర్నలిస్టులు, ప్రైవేట్ వైద్యులు, శ్రీకాంత్ మిత్ర బృందం ప్రజల ప్రాణ రక్షణ కోసం హెల్మెట్లు పంపిణీచేయడంఅభినందనీయమని అన్నారు. హెల్మెట్ వల్ల మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలనుకూడాకాపాడగలమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం వాహన దారులకు హెల్మెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో సందాని, డిపిఆర్ఓ శ్రీనివాస్, డీఎస్పీ సంపత్ రావు, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, గణపురం సిఐ సిహెచ్ కర్ణాకర్ రావు, స్థానిక సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, తెలంగాణ స్టేట్ జర్నలిస్టుల సంఘం నాయకులు, పావుశెట్టి శ్రీనివాస్, సుధాకర్,ఎడ్ల సంతోష్, చక్రవర్తి హాస్పిటల్ వైద్యులు తరుణ్ రెడ్డి,శ్రీకాంత్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు. అనంతరం వాహన ర్యాలీకి శాసనసభ్యులు సత్యనారాయణ రావు జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ నుండి సాయిబాబా దేవాలయం వరకు హెల్మెట్ ధరించి వాహనం నడిపి అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మండలంలోని సర్పంచులు, గ్రామంలోని యువకులు, ప్రజలు, గణపురం, రేగొండ ఎస్సైలు, సింగరేణి సెక్యూరిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గణపురం నుండి హైదరాబాద్ వరకు నూతన బస్ సర్వీస్ ప్రారంభం





- భూపాలపల్లిశాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక :

గణపురం నుండి హైదరాబాద్ వరకు నూతన బస్ సర్వీస్ ను భూపాలపల్లి శాసన సభ్యులుగండ్రసత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ సంయుక్తంగా శుక్రవారం గణపురం బస్‌స్టాండ్ లో ప్రారంభించారు. గణపురం బస్ స్టాండ్‌లో నిర్వహించిన నూతన బస్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ నగరానికి రాకపోకలు సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సర్వీసును ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వైద్య సేవలకు వెళ్లేప్రజలుతదితరులకు ఈ సర్వీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రవాణా సౌకర్యాలను విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో రవాణా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ ప్రయాణికులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. బస్ స్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో బంగారు పతకాలు

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి27(తెలంగాణ పత్రిక )

విద్యార్థులు గణిత శాస్త్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని గణిత శాస్త్రంలోని విషయాలను విశ్లేషణాత్మకంగా తెలుసుకోవడం ద్వారా వారికి పలు పోటీ పరీక్షల్లో విజయం సులభతరం అవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు బంగారు పతకాలు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు గణిత శాస్త్రం పట్ల పట్టు సాధింప చేయడానికి మరియు వాటిలోని విషయాల పట్ల సంపూర్ణంగా అవగాహన కలిగించడానికి వివిధ స్థాయిలలో పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని మరియు ఆ స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను వివిధ సంస్థల ద్వారా నిర్వహింపబడేటువంటి పలు ఒలింపియాడ్ లలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందిస్తూ విజయమే లక్ష్యంగా ప్రణాళికల రూపొందించడం జరుగుతుందని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణతో ప్రశంసనీయమైన విజయాలు సాధించడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేస్తూ ఇటీవల కాలంలో ఎస్ఓఎఫ్ నిర్వహించినటువంటి అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాల్లో పాఠశాలకు చెందినటువంటి పలువురు విద్యార్థులు అసమాన ప్రతిభను కనబడచడమే కాకుండా బంగారు పతకాలను సైతం కైవసం చేసుకోవడం చాలా గొప్ప విషయమని చెప్పారు. 3వ తరగతి వశ్విత అక్షయ, 4వ తరగతి ఎస్.అయాన్,



జతిన్ సిద్ధార్థ, వి.తేజస్, 5వ తరగతి పి.మయాంక్ రెడ్డి, పి రిత్విక్ రెడ్డి, పి.సాధ్విని,6వ తరగతి బి కార్తికేయ గౌడ్, కే.క్రిసిక్ ప్రిన్స్, కే.సమర్ధ్,7వ తరగతి బి.స్నితిక్, జి.సాయి ప్రణవి, జి.సహంస్ తదితరులు బంగారు పతకాలు సాధించాలని గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలు అందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల్లో 'ప్రేరణ' నింపిన ఆనందిత ఫౌండేషన్

**– ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలి**

**ముధోల్: ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక)**

పదవ తరగతి విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని చేరుకోవాలని మండల విద్యాధికారి ఎ. సుభాష్ పిలుపునిచ్చారు. శుక్రవారం భైంసా పట్టణంలోని సూరలోక గార్డెన్ ప్రాంగణంలో ఆనందిత ఫౌండేషన్ నిర్మల్ మరియు మండల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం "పరీక్షల సంసిద్ధత ప్రేరణ తరగతులు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి సుభాష్ మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమైన దశ అని, ప్రణాళికాబద్ధమైన చదువుతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని పేర్కొన్నారు. నిరంతర సాధన, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం పాటిస్తూ భైంసా మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.

**ఒత్తిడిని జయించాలి : డాక్టర్ సురేష్ అల్లాడి**

ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ అల్లాడి విద్యార్థులకు పరీక్షల సమయంలో కలిగే ఒత్తిడి, ఆందోళనలను ఎలా అధిగమించాలో వివరించారు. "పరీక్ష అంటే భయం కాదు, అది మీ ప్రతిభను చాటుకునే అవకాశం" అని పేర్కొంటూ సరైన నిద్ర, సమతుల్య ఆహారం, ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు.

**సంకల్ప బలమే విజయం: జెసి వాడేకర్ లక్ష్మణ్**

ఆనందిత ఫౌండేషన్ చైర్మన్, జేసీఐ నిర్మల్ స్ఫూర్తి ప్రెసిడెంట్,మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన లక్ష్యాన్ని



నిర్దేశించుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను గౌరవిస్తూ, కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఉద్బోధించారు.

**నిపుణుల మార్గదర్శనం**

విద్యార్థులకు ప్రేరణ నిపుణులు కె. రమేష్ మోటివేషన్ స్పీకర్,గంగుల చిన్నన్న (తెలుగు), వర్మ (గణితం), .కనకరాజు తదితరులు పరీక్షల రాత విధానం, టైమ్ మేనేజ్మెంట్ మరియు రివిజన్ పద్ధతులపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సైకాలజిస్ట్ అనిల్ దూగ్గే, స్పీకర్లు రాజేష్, గంధం సాయినాథ్ తమ ప్రసంగాలతో విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో భైంసా మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 1000 మందికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దీంతో బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన ఆనందిత ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు.

# పిఎం పోషణ్ తనిఖీలో భాగంగా కెజిబివి పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 27**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారాన్ని పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు సమీక్షించారు.స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ, పదో తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం తీసుకుంటున్న ప్రణాళికల పై అక్కడి స్పెషల్ ఆఫీసర్లు,సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక తరగతులు, రివిజన్ ప్లాన్, మోడల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు తెలుసుకుని, కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు.విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న అన్ని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠ్యంశాల్లోని పలు ప్రశ్నలు అడిగి వారి చదువు, లక్ష్యాలు, ఆశయాల గురించి తెలుసుకుని ప్రోత్సహించారు. చదువును ఇష్టంతో చదివి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు, మీ పాఠశాలకు జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఆరోగ్యం,భద్రత పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.పిఎం పోషణ్ పథకం లక్ష్యాలకు అనుగుణం గా నాణ్యమైన ఆహారం





అందించాలని ఆదేశించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం,వసతి సదుపాయాల పై నేరుగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, తహసీల్దార్ రామ్మోహన్, కెజిబివి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తో ముందుకు సాగాలి...

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక:**

10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో 10వ తరగతి ఉత్తమ ఫలితాల సాధన పై విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రతిభను విశ్లేషించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా గణితం, సైన్స్, ఇంగ్లీషు వంటి ప్రధాన సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో రోజువారీ పరీక్షలు, వారాంత మోడల్ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. పరీక్షలు అంటే భయం కలగకుండా, ఆత్మవిశ్వాసంతో నిర్భయంగా వ్రాసేలా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ధైర్యం నింపాలని సూచించారు. తల్లిదండ్రులతో సమన్వయం పెంచి విద్యార్థుల హాజరు,అభ్యసన పురోగతి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాను ఉత్తమ ఫలితాల సాధనలో ముందంజలో



నిలిపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మండల విద్యాశాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లాకు తీన్మార్ మల్లన్న రాక మార్చి 4న రైతుల దీక్షకు సంపూర్ణ మద్దతు

**– కాలువ పనులు పూర్తి చేయాలంటూ ఉద్యమం**
**– సిరిసిల్ల జిల్లా కు వస్తున్న తీన్మార్ మల్లన్న దీక్షకు వస్తాను**
**– రైతులకు సంపూర్ణ మద్దతు టీఆర్పీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హామీ**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మానకొండూరు, సిరిసిల్ల నియోజకవర్గాలకు చెందిన 12 గ్రామాల ప్రజలు గురువారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసి తమ సమస్యలను వివరించారు. కాళేశ్వరం ప్యాకేజీ పరిధిలోని 11/6 కాలువ పనులు అసంపూర్తిగా వదిలేయడం వల్ల 12 గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలిపారు. ఈ కాలువ పూర్తి అయితే దాదాపు 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, ప్రస్తుతం నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.ఈ సమస్యపై గతంలో దాదాపు 19 రోజుల పాటు రిలే నిరాహార దీక్ష నిర్వహించగా, చివరి రోజు అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు వచ్చి 6 నెలల్లో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు కాలువ పూర్తి కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మళ్లీ పెద్ద లింగాపూర్ సబ్‌స్టేషన్ ఎదుట నిరాహార దీక్ష కొనసాగిస్తున్నామని, తమ దీక్షకు మద్దతుగా రావాలని తీన్మార్ మల్లన్న ను కోరారు.దీనిపై స్పందించిన తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తానని, మార్చి 4న దీక్షా శిబిరానికి స్వయంగా హాజరై రైతులకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తానని హామీ ఇచ్చారు.రైతులు మాట్లాడుతూ "మా సమస్యను పరిష్కరించేందుకు మీరు తప్ప మాకు ఇంకెవరూ లేరు, మా పక్షాన నిలబడి న్యాయం చేయాలి" అంటూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో 12 గ్రామాల రైతులు, గ్రామ ప్రతినిధులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డి ఎ ఏరియర్స్ ను దశలవారీగా కాకుండా ఒక్కసారే చెల్లించాలి

**– సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని నిరసన**




**మాడుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 27:(తెలంగాణ పత్రిక):-**

మాడ్గులపల్లి మండలం స్కూల్ కాంప్లెక్స్ లో భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ టీఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ పున్న సోమనాథ్ ఆధ్వర్యంలో ప్ల కార్డ్స్ తో నిరసన తెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా పున్న సోమనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటువంటి డిఏ ఏరియర్స్ ను దశలవారీగా కాకుండా ఏక మొత్తంలో చెల్లించాలని అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మాడ్గులపల్లి మండల విద్యాధికారిణి వెంకటమ్మ సంఘీ బావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ఈ యు, సిపిఎస్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మరియు గ్యార శీనయ్య, నిమ్మనగోటి కరుణాకర్, జగన్, పరమేష్, ఇతర మండల ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# శ్రీ వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన నూతన కమిటీ ఎన్నిక




**దేవరుప్పుల ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక):**

శ్రీ వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన కమిటీని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ చైర్మన్ గా చెన్నూరి నర్సింగరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా పాముకుట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సుడిగాల మల్లేష్, కోశాధికారిగా దరగాని కృష్ణను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా పంతం సోమన్న, పెద్ది సందీప్, నక్క భాస్కర్, సుడిగాల నరేష్, కాశబోయిన యాకన్న, కాశబోయిన మల్లేష్, భాష పాక ఉప్పలయ్య, ఒంగూరి వెంకన్న, పడమటింటి కుమార్, భాషపాక అశోక్, భాషపాక అభిషేక్, పడకంటి శ్రీకాంత్, పడకంటి నరసింహాచారి, రేషపల్లి శ్రీమాన్, జంపాల నవీన్, పైండ్ల సుధాకర్, పైండ్ల అంజయ్య, దొంటిక మహేష్, ఎలకపెల్లి బాలయ్య, తోట రవి, ఎడ్ల సోమ నరసయ్య, కాడబోయిన వినోద్ కుమార్, రేషపల్లి వంశీ, జిట్టే సంపత్, నల్ల రమేష్, నల్ల ఉపేందర్, గుమ్మడవెల్లి శ్రీనివాస్, అజ్మీర విజయ్, జాటోత్ వీరన్న, మూడ రవి, బానోత్ నవీన్, గిట్ల ఉమేష్, ఉత్తెపు రవి, బిట్ల ఉమేష్ లను నియమించారు.

# విద్యుత్ లో-వోల్టేజీ సమస్యల నివారణకు స్థల పరిశీలన

**– విద్యుత్ శాఖతో కలిసి స్థల పరిశీలన త్వరలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు**
**– ప్రజల ఇబ్బందులు తీర్చడమే లక్ష్యం: మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 27:**

పెబ్బేరు పట్టణంలోని 11వ వార్డులో దీర్ఘకాలంగా వేధిస్తున్న లో-వోల్టేజీ సమస్య పరిష్కారానికి మున్సిపల్ యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, 11వ వార్డు కౌన్సిలర్ పర్వీన్ షకీల్ శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని విద్యుత్ అంతరాయం లేకుండా ఉండే విధంగా అనువైన స్థలాన్ని గుర్తించినట్లు చైర్మన్ తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం మున్సిపాలిటీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పూర్తయ్యాక 11వ వార్డులో లో-వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చందంపేట అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు శ్రీమంతం జరిపించిన అంగన్వాడి.టీచర్ స్వప్న



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట్ మండలం చందాపూర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ స్వప్న ఆధ్వర్యంలో రెండవ ఈవెంట్ లో భాగంగా నాలుగవ శుక్రవారం నాడు గర్భవతులకు శ్రీమంతం ఫంక్షన్ నిర్వహించడం జరిగిందని కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు మరియు నాణ్యమైన పౌష్టికాహారం మూడేళ్ల చిన్నారులకు మెరుగైన విద్యతోపాటు పరిరక్షణ పై ప్రత్యేకదృష్టి సారి స్తున్నట్లు అంగన్వాడీ టీచర్ స్వప్న తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలుతో పాటు వివో. లీడర్ శ్యామల. అంగన్వాడి ఆయా స్వరూప. గర్భవతులు బాలింతలు తల్లులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## డ్రైవర్ల చూపు మెరుగైతే ప్రమాదాలు తగ్గుతాయి

- "అరైవ్ అలైవ్ 2026" రెండో దశలో ఉచిత కంటి పరీక్షలు
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 ఫిబ్రవరి

రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ అలైవ్ " రెండవ దశ కార్యక్రమం మెదక్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణంలోని బస్సు డిపో ప్రాంగణంలో బస్సు డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రారంభించారు. మెదక్ టౌన్ పోలీస్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి స్థానిక వైద్యుల సహకరంతో బస్సు డ్రైవర్లకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించి, దూరదృష్టి లోపం, చూపు మందగించడం, కంటి ఒత్తిడి వంటి సమస్యలు ఉన్న డ్రైవర్లను గుర్తించారు. చూపు సమస్యలు ఉన్న డ్రైవర్లకు ఉచితంగా కళ్ళజోళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ చట్టాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతుల పై అవగాహన కల్పించారు. అధిక వేగం, లేన్ క్రమశిక్షణ లోపం, అలసటతో వాహనం నడపడం వంటి అంశాలు ప్రమాదాలకు దారితీస్తాయని వివరించారు. ప్రయాణికుల ప్రాణ భద్రత డ్రైవర్ల బాధ్యతేనని తెలిపారు.అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, డ్రైవర్లలో చూపు సంబంధిత సమస్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతున్నాయని తెలిపారు. అందువల్ల ప్రతి డ్రైవర్ కాలానుగుణంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సరైన చూపు, ఆరోగ్యం పై శ్రద్ధ, ట్రాఫిక్ నియమాల కట్టుదిట్టమైన పాటన ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లలో అవగాహన పెరిగి, రోడ్డు ప్రమాదాల నివారణకు గణనీయంగా దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిపో మేనేజర్ సురేఖ, మెదక్ టౌన్ సీఐ మహేష్, ఆర్టీసీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెంచువాడ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

- విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 27:

పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక పాఠశాల చెంచువాడలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిగా జగదీష్, మండల విద్యాధికారిగా శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా రజిని బాధ్యతలు స్వీకరించగా, సుమారు 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నరాములు మాట్లాడుతూ విద్యార్థులలోని సహజ నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇటువంటి స్వయం పరిపాలన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వాతి, రాధ, శిరీషలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు పథకాలు





- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బోయినపల్లి మండలం నర్సింగాపూర్ లో మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ప్రారంభం
- మత్స్య కార్మికులకు పరికరాల పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, తెలంగాణ పత్రిక

మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆద్వర్యంలో బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో రూ. 8 లక్షల 91 వేలతో మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, శుక్రవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శ్రీనివాస్, ఎన్ ఎఫ్ డీబీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ కన్నప్ప, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎస్వీ మురుగన్, జిల్లా మత్స్య అధికారి సౌజన్యతో కలిసి ప్రారంభించారు. నర్సింగాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి అందించారు. అనంతరం చేప పిల్లల పెంపకం చేసే యూనిట్‌ను ప్రారంభించారు. చేప పిల్లల ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు చేప పిల్లలకు వేసే దాణా, మందులు, చేపల వేటలో వినియోగించే వలలు, పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఉపాధి పొందేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని వివరించారు.ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ చొప్పరి రాంచంద్రం, అధికారులు ప్రకాష్ ముత్తు, సునీల్ కుమార్, విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల భాగస్వామ్యం కావాలి

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- విద్యార్థులు గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, తెలంగాణ పత్రిక

విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించాలి అరైవ్-అలైవ్లికార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అగ్రహారం వద్ద గల కె-కన్వెన్షన్ హాల్లో జేఎన్టీయూ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ,ట్రాఫిక్ నియమలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రత పై అవగాహన పెంపొందించుకోవడం వలన రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. జిల్లాలో ఎస్పీ ఆదేశాల మేరకు అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా వాహనం నడిపే సమయాల్లో హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, తప్పని సరి అని, అతివేగం నివారణ, మద్యం సేవించి వాహనం నడపడం,ర్యాష్ ,రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని విద్యార్థులకు వివరించారు.

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అత్యవసరం

ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అపరిచిత లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారం ఎవరికీ పంచుకోవద్దని హెచ్చరించారు. ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

### గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యానికి, కుటుంబానికి మరియు సమాజానికి హానికరమని వివరించారు. మత్తు పదార్థాల వ్యసనం చట్టపరమైన చర్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.

### మహిళల రక్షణ కోసం జిల్లా షీ టీమ్ సేవలు..

మహిళల భద్రత కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలు,విద్యార్థులు ఎలాంటి వేధింపులు గురైన నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.మహిళల భద్రతకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఆర్.ఐ సురేష్, ఎస్.ఐ లు రామ్మోహన్, రాజు,షీ టీమ్ ఏ ఎస్.ఐ ప్రమీల సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో అయ్యవారి పల్లి సర్పంచ్‌కు తప్పిన ప్రాణాపాయం: అధికారుల నిర్లక్ష్యమే కారణమా



భిక్కనూర్, కామారెడ్డి, ఫిబ్రవరి 27 ( తెలంగాణ పత్రిక ) :

బిక్కనూరు మండలం అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ జాల సత్యం గురువారం సాయంత్రం విద్యుత్ షాక్‌కు గురయ్యారు. గ్రామంలోని వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో, ఆ సమస్యను పరిష్కరించే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ ఘాతానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిన సర్పంచ్‌ను గమనించిన గ్రామస్థులు వెంటనే చికిత్స నిమిత్తం కామారెడ్డిలోని మెడికేర్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు.

### ఏడాది గడిచినా పట్టించుకోని అధికారులు


గ్రామంతో పాటు వ్యవసాయ బావులకు వేర్వేరుగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఏడాది క్రితమే డీడీలు చెల్లించినట్లు సర్పంచ్ తెలిపారు. అయినప్పటికీ విద్యుత్ శాఖ ఏఈ, డీఈ లు స్పందించకపోవడం వల్లే తానే స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చిందని, వారి నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నీల నాగరాజు ఎన్నిక

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 27 ( తెలంగాణ పత్రిక).

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా వీణవంక మండల కేంద్రానికి చెందిన నీల నాగరాజు ని, శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా నీల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర పరిధిలోగల అన్ని జిల్లా లో మండలాలలో వారం రోజుల్లో కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలంగాణ ఉద్యమకారుల యొక్క హామీలు అమలు జరిగేవరకు పోరాటం కొనసాగిస్తామని వారు అన్నారు. నాయొక్క నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కి తెలంగాణ ఉద్యమకారుల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.





(T.S. Regd)
తెలంగాణ ఉద్యమకారులఫోరం
తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం
రాష్ట్ర కమిటీ
సెల్ : 7702877493, 9347237778

27 -02-2026

నియామక పత్రం

శ్రీ నీల నాగరాజు గారిని
తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్
రాష్ట్ర కార్య దర్శి గా
నియమిస్తూ ప్రకటిస్తున్నాం.
ఉద్యమ కారుల ను
ఐక్యం చేస్తూ తెలంగాణ ఉద్యమ కారుల
ఆత్మ గౌరవం
సంక్షేమం కోసం కృషి చేయాలని కోరుతున్నాం.

Dr చీమ శ్రీనివాస్
చైర్మన్
తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్

# ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేయాలి

- విసిబుల్ పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ
- విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు
- లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి
- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 ఫిబ్రవరి

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేయాలి అని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, ఎన్‌బీడబ్ల్యూస్, మిస్సింగ్ కేసుల వివరాలను ఎస్పీ సమీక్షించారు. ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. అత్యాచార, పోక్సో కేసుల్లో నిర్ణీత గడువుల్లో దర్యాప్తు పూర్తి చేసి దోషులను కోర్టు ముందు నిలపాలని ఆదేశించారు.జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ రెండు గంటల పాటు వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు



తప్పవని హెచ్చరిస్తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికతో విని స్పందించాలని సూచించారు. క్యూఆర్టీలు జిల్లా వ్యాప్తంగా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నాయని, ఇందుకు ఐజీ ప్రశంసలు వ్యక్తం చేశారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని ప్రశంస పత్రాలతో ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్ గారు, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు జర్జ్, రేణుక రెడ్డి, మహేష్, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి తదితరులు, జిల్లా ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

సంగారెడ్డి ఫిబ్రవరి 27(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో జాతీయ సేవా పథకం మరియు మేరా యువ భారత్, సంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ మరియు జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. యువతను దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం, సామాజిక సమస్యలపై యువతరంలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా “భారత ప్రజాస్వామ్యంపై ఎమర్జెన్సీ ప్రభావం” అనే అంశంపై యువత తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, మానవ హక్కుల ప్రాముఖ్యతను వారు విశదీకరించారు. సంగారెడ్డి జిల్లాలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం తొలిసారిగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో విజేతలైన ఐదుగురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని, అక్కడ విజయం సాధించిన వారు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం పొందుతారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతలో 400 మందికి పైగా నమోదు చేసుకోగా, అందులోంచి ఎంపికైన 62 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జడ్జీలుగా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్




అఖిలేష్ రెడ్డి, లా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శ్రీలత, యువజన అధికారి శశాంక్, కళాశాల ప్రొఫెసర్ పి. సుజాత వ్యవహరించారు. కార్యక్రమంలో మై భారత్ సంగారెడ్డి అధికారి కిరణ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జోష్నా, డాక్టర్ వల్లి సౌభాగ్యం, ఉమా మహేశ్వరి, కళాశాల అధ్యాపక బృందం, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్, జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు మరియు యువత పాల్గొన్నారు.

# కుట్రలు పటాపంచలు కడిగిన ముత్యంలా కవితక్క

- కుట్రదారులకు చెంపదెబ్బ కోట్టే విధంగా తీర్పు ఇచ్చిన న్యాయ స్థానం
- గుంజపడుగు హరిప్రసాద్ జాగృతి జిల్లా అధ్యక్షులు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక )

కరీంనగర్‌లో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్స్ పంపిణి చేసి సంబరాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధినేత్రి కవితక్క మీద పెట్టిన తప్పుడు కేసును పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఈరోజు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టివేయడం చాలా సంతోషకరం. కవితక్క పై పెట్టిన ఢిల్లీ లిక్కర్ కేసు అనేది తప్పుడు కేసు అని రౌస్ ఎవెన్యూ కోర్టు తేల్చి చెప్పి కేసులు కొట్టివేయడం సంతోషకరమైన విషయం సిపిఐ పెట్టిన లిక్కర్ లో కేసులో స్కాం లేదని కోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం కావాలని రాజకీయంగా దెబ్బ కొట్టడం కోసమే ఇలాంటి తప్పుడు కేసులకు పాల్పడిందని ఈ కేసులో కవిత అక్క తో పాటు కేజ్రీవాల్ మనీష్ సిసోసిడా అందరికీ క్లీన్ చీట్ వచ్చిందని అన్నారు. నిజం నిప్పులాంటిది ఎప్పటికైనా ధర్మం గెలుస్తుంది సత్యం నిలబడుతుంది చెప్పడానికి ఈ తీర్పే నిదర్శనం. తెలంగాణ ఆడబిడ్డపై అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి న్యాయ స్థానంలో చెప్ప దెబ్బ లాంటి తీర్పు వచ్చిందని తెలంగాణ ప్రజలు రాబోయే ఈ కలలో అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెబుతారని వారు అన్నారు. రాజకీయంగా సహాకరించాని వారిపైన ఇలాంటి అక్రమ కేసులు పెట్టడం మానుకోకపోతే ప్రజలే బిజెపి



పార్టీకి బుద్ది చెబుతారని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, అధివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, జిల్లా సీనియర్ నాయకులు వారల శ్రీనివాస్, రంగరవేణి లక్ష్మణ్, పిన్నింటి సంగీత రెడ్డి, యండి సల్మ, పూదరి రజేశ్వరి గౌడ్, కుర్ర పోచాయ్య, గాలిపల్లి రాత్కకర్ చారి, యండి హుసైన్ జంగ అపర్ణ, బండ అశోక్, సంతోష్ యాదవ్, కుర్ర కౌసిక్, బసవేణి రాజేందర్, కొత్తురి రఘు, గుండెటి తిరుపతి పుసాల పవన్, ఎండి రజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలకు ఈ ఫ్రీ ప్రైమరీ కిట్ల పంపిణీ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, లక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాల, అదేవిధంగా అయోధ్యాపురం ప్రాథమిక పాఠశాలలకు ఫ్రీ ప్రైమరీ తరగతులకు సంబంధించిన బోధన ఉపకరణాలు జిల్లా విద్యాశాఖ నుండి పంపిణీ చేశారు. ఈ టి ఎల్ ఎం మెటీరియల్ ను శుక్రవారం ఆయా పాఠశాలలో ఎంఈఓ జింజిరాల రవి కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఫరూక్, సర్పంచు శిరీష నరేష్ ఈ ఫ్రీ ప్రైమరీ కిట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవి కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ తరగతులు కూడా ప్రారంభించడం జరుగుతుందని, తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రభుత్వ పాఠశాల విద్యా నాణ్యతను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షాహీన్ సుల్తానా, సావిత్రి ఉపాధ్యాయులు నిఖిల్, యాకయ్య, లక్ష్మయ్య, కుమార్, సఫియా బేగం, మంజుల, జ్యోతి, సీఆర్పీలు నరేష్, రవి కుమార్, తదితరులు



పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

- పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలి
- జిల్లా విద్యాధికారి విజయ శ్రీ
- ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య




వెల్దుర్తిమండల ప్రతినిధి, ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ప్రభుత్వ పాఠశాల ఫేర్వెల్ డే లో జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఇచ్చే వీడుకోలు సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యా అధికారిని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఫేర్వెల్ డే కార్యక్రమాలు పరస్పర స్నేహభావాన్ని పెంచుతాయన్నారు 10వ తరగతి వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని మంచి మార్కులతో రాణించాలని ఆమె సూచించారు పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రతి విద్యార్థి చదువుకునేలా తమ ఉపాధ్యాయులు సిబ్బంది రోజువారిగా విద్యార్థుల దినచర్య స్టడీని ఎప్పటికప్పుడు ఫోన్ల ద్వారా పర్యవేక్షించాలన్నారు డీఈఓ ను ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య జిల్లా క్రీడల అధికారి రమేష్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అరవింద్ కేజ్రీవాల్ పై పెట్టిన కేసు కొట్టివేత కొత్తగూడెంలో స్వీట్ల పంపిణీ



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అమాద్మీ పార్టీ నాయకులు ఆనందోత్సాహాల మధ్య స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయనపై నమోదైన లిక్కర్ కేసు నిరాధార ఆరోపణలతో పెట్టబడిందని, కోర్టు ఆ కేసును కొట్టివేయడంతో పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ అవుటుపల్లి రాంబాబు ఆధ్వర్యంలో పట్టణంలో స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. రాజకీయ ప్రేరేపితంగా తప్పుడు కేసులు నమోదు చేసినప్పటికీ న్యాయం గెలిచిందని నాయకులు పేర్కొన్నారు. న్యాయస్థానం తీర్పు తమ నాయకుడి నిర్దోషిత్వాన్ని స్పష్టం చేసిందని వారు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి తుమ్మలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తొలి వెలుగు రఘు పై దమ్మపేట పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసిన దమ్మపేట కాంగ్రెస్ నాయకులు.

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 27




రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ తొలివెలుగు రఘు పై చర్యలు తీసు కోవాల్సిందిగా దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు ఈరోజు దమ్మపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై ఫిర్యాదు చేశారు గత 40 సంవత్సరాల నుండి రాష్ట్ర జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జీవితం తెరిచిన పుస్తకం అని ఎప్పుడు అభివృద్ధి గురించి ఆలోచించే తుమ్మలపై రఘు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుపుతూ దమ్మపేట ఎస్ ఐ కాంగ్రెస్ నాయకులు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో దమ్మపేట సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ స్వయం ప్రసాద్ మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వర రావు కొయ్యల అచ్యుతరావు అడపా రాంబాబుబికాసాని నాగప్రసాద్ ఎండి వలీ పాషా యర్ర వసంతరావుబిప్రభాకర్అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# ఆటపాటలతో చిన్నారులకు విద్యను అందించాలి

**- కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి**



దేవరుప్పుల, ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక):

అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో విద్యను అందించాలని కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి అన్నారు. శుక్రవారం మండలంలోని కామారెడ్డి గూడెం అంగన్వాడి సెంటర్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం, యూనిఫార్మ్ పంపిణీ కార్యక్రమం జరగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం యూనిఫార్మ్ అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ చింత రవి మాట్లాడుతూ చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిల్లలు ఆరోగ్యంగా దృఢంగా ఉండడం కోసం ప్రభుత్వం నాణ్యమైన పౌష్టిక ఆహారం అందజేస్తున్నదన్నారు. ఆరోగ్యం గా ఉండడం కోసం ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు ఎదగడం కోసం వారికి నచ్చిన ఆటవస్తులతో,పాటలతో అల్లరింప చేస్తూ విద్య వైపు ఆకర్షితులు అయ్యేవిధంగా చూసుకోవాలన్నారు. చిన్నారులను క్రమశిక్షణలో పెట్టేందుకు టీచర్ల పాత్ర ఎంతో కీలకమైనది అని ఆయన అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సావిత్రి, ఉప సర్పంచ్ పులిపంపుల భాస్కర్, వార్డు సభ్యులు చింత లక్ష్మి, మరాటి నర్సమ్మ, కొండయ్య, మారేపల్లి స్వాతి, మురళి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలి, అంగన్ వాడి టీచర్లు దుద్దుల నిర్మల, గాదరి రాములమ్మ, నారెడ్డి దేవేంద్ర, ఆశ వర్కర్ మహమ్మద్ పర్వీన్, పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

**- గూడూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో**




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో మహబూబాబాద్ ఎస్పీ ఆదేశాల మేరకు గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో, శుక్రవారం రోజున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అర్రివ్ అలీవ్ " రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ, ఎస్సైలు హాజరై, ప్రజలకు రోడ్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరాలనే ఉద్దేశంతో "అర్రివ్ అలీవ్ " కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆటో ఢీకొని వ్యక్తి మృతి

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి27:(తెలంగాణ పత్రిక)



పోలీసులకు పిర్యాదు చేసిన సంఘటన మండల పరిధిలోని రామతీర్థం గ్రామం లో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్థ లు, పోలీసులు, కుటుంబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామ తీర్థం గ్రామానికి చెందిన కుర్మ సాయిలు (58) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తు న్నడు. కాగా గురువారం గ్రామంలో పలు విందుల లో పాల్గొని మండల కేంద్రమైన పాపన్న పేట కు ఓద్విచక్ర వాహనం పై వెళుతున్న క్రమంలో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన ఓ ఆటో మండల కేంద్రమైన పాపన్న పేట నుండి స్వగ్రామానికి అతివేగంగా వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం పై ఉన్న సాయిలు కు డి కొనడంతో కిందపడి గాయాలు కావడంతో ఆటో చాలకుడు క్షతగాత్రుణ్ణి చికిత్స నిమిత్తం పాపన్న పేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి ఇంటివద్ద వదిలి వెళ్ళగా రాత్రి నిద్రించిన మృతుడు శుక్రవారం ఉదయం నిద్ర లేవకపోవడంతో కుటుంబీకులు వెళ్ళి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గమనించి వెంటనే గ్రామస్తుల సహకారంతో పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో పాపన్న పేట పోలీసులు హుటా హుటీన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య నాగమణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడికి భార్య నాగమణి ముగ్గురు కుమారులు ఉన్నారు

# కులం కళ్ళు మూసుకుపోయిన చోట మానవత్వం శవమై పుడుతుంది

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 27:

పరిచయం: మనుషుల మధ్య ఉండాల్సింది మమకారం, పంచాల్సింది ప్రేమ. మనసులు కలిస్తేనే సమాజం సుస్థిరంగా ఉంటుంది. కానీ నేటి వాస్తవం చూస్తే మనిషిని మనిషిగా చూడనివ్వకుండా అడ్డుపడుతున్న అతిపెద్ద గోడ కులం. "కులం కళ్ళు మూసుకుపోయిన చోట మానవత్వం శవమై పుడుతుంది" అనే మాట కేవలం ఉపమానం కాదు, సమాజం ఎదుర్కొంటున్న చేదు నిజం. కుల భావం పెరిగిన చోట విచక్షణ చనిపోతుంది; అక్కడ దయ, కరుణలకు స్థానం ఉండదు. ద్వేషం, అహంకారం మాత్రమే రాజ్యమేలుతాయి.



**కులం ఒక సామాజిక రుగ్మత**

కుల వ్యవస్థ మొదట్లో వృత్తి ఆధారంగా ఏర్పడినా, కాలక్రమేణా అది మనిషి విలువను కొలిచే ప్రమాదకర ప్రమాణంగా మారింది. పుట్టుకతోనే మనిషికి ఒక ముద్ర వేసి, ఆ ముద్ర ఆధారంగా గౌరవం ఇవ్వడం లేదా అవమానించడం మన సమాజంలో ఇంకా కొనసాగుతోంది.

**కులం అనే మత్తు తలకెక్కినప్పుడు:**

ఎదుటివాడి ఆకలి కనిపించదు, అతని బాధ అర్థం కాదు. తోటి మనిషి ప్రాణానికి విలువ ఇవ్వాలనే స్పృహ నశిస్తుంది. మనసు కఠినమై, మానవత్వం మసకబారుతుంది. ఇది కేవలం సామాజిక సమస్య కాదు ఇది మనుషుల మధ్య విశ్వాసాన్ని చెరిపేస్తున్న మానసిక వ్యాధి.

**మానవత్వం ఎందుకు మరణిస్తోంది?**

మనుషుల మధ్య గోడలు కట్టినప్పుడు, మనసుల మధ్య దూరం సహజంగా పెరుగుతుంది. ఒక వ్యక్తి ఆపదలో ఉన్నప్పుడు "అతడు ఏ కులం వాడు?" అని ముందుగా ఆలోచించే స్థితి రావడం మానవత్వం మరణించడానికి మొదటి సంకేతం. నేటి సమాజంలో కనిపిస్తున్న కొన్ని దారుణాలు: కుల గౌరవం పేరుతో జరిగే హానర్ కిల్లింగ్స్ దళితులపై దాడులు, వివక్ష దేవాలయ ప్రవేశానికి అడ్డంకులు అంతరజాతి వివాహాలపై హింస సామాజిక బహిష్కరణ రక్తానికి రంగు ఒకటే. ప్రాణానికి కులం లేదు. అయినా మనిషి తనే సృష్టించుకున్న ఈ భ్రమలో పడిపోయి, జీవమున్న మనిషిని కన్నా మృతమైన కుల గర్వాన్ని కాపాడుకోవడం ఇదే సమాజాన్ని స్మశాన నిశ్శబ్దంలోకి నెట్టుతోంది.

**నగర్ కర్నూల్ జిల్లా సంఘటన మనకు ఇచ్చిన గట్టి హెచ్చరిక**

నగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లిఖార్జున స్వామి జాతరలో జరిగిన అమానుష ఘటనలో రెండేళ్ల పసిపాప ప్రాణాలు కోల్పోవడం సమాజాన్ని కలచివేసింది. పసిపాపకు కులం తెలియదు, ద్వేషం తెలియదు, భేదం తెలియదు. అయినా కుల అహంకారం అంధత్వంగా మారినప్పుడు నిర్దోషుల ప్రాణాలే బలి అవుతున్నాయి.

**ఈ సంఘటన మనందరికీ ఒక ప్రశ్న వేస్తోంది:**

మనిషి ప్రాణం పెద్దదా? లేక కుల అహంకారమా? మార్పు ఎక్కడ మొదలవ్వాలి? కుల నిర్మూలన ఒక్కరోజులో జరగదు. కానీ కుల పిచ్చిని తగ్గించడం ప్రతి వ్యక్తి చేతిలో ఉంది. మార్పు సమాజం నుంచి కాదు – మన మనసుల నుంచి మొదలవ్వాలి. 1) విద్యలో విలువలు పెంపొందాలి చదువు అంటే కేవలం ఉద్యోగం కోసం కాదు, సంస్కారం కోసం అన్న భావన బలపడాలి. పాఠశాలల నుంచి సమానత్వం, మానవత్వం, రాజ్యాంగ విలువలు బోధించాలి. 2) యువత పాత్ర కీలకం యువత కులాలకతీతంగా స్నేహాలను, బంధాలను నిర్మించాలి. సోషల్ మీడియా, కళ, సాహిత్యం ద్వారా సమానత్వ సందేశం పంచాలి. పాత మూఢనమ్మకాల్ని ప్రశ్నించే ధైర్యం యువత చూపాలి. 3) కుటుంబాల్లోనే మార్పు రావాలి పిల్లలకు చిన్నప్పటి నుంచే "మనిషి విలువ గుణంలో ఉంది, కులంలో కాదు" అనే బోధ ఇవ్వాలి. ఇంట్లో మాట్లాడే మాటలే భవిష్యత్ సమాజాన్ని తీర్చిదిద్దుతాయి. 4) చట్టాల అమలు కఠినంగా ఉండాలి వివక్ష, హింస, హానర్ కిల్లింగ్స్‌పై కఠిన చర్యలు తప్పనిసరి. చట్టం ముందు అందరూ సమానమే అన్న భావన కేవలం పుస్తకాలలో కాక, ఆచరణలో కనిపించాలి. 5) సామాజిక ఐక్యత కార్యక్రమాలు పెరగాలి అంతరజాతి వివాహాలకు ప్రోత్సాహం, సామూహిక వేడుకలు, గ్రామస్థాయి ఐక్యత సమావేశాలు – ఇవి గోడలను కూల్చగలవు. మనం మర్చిపోతున్న నిజం కులం మనిషి సృష్టి మానవత్వం ప్రకృతి ప్రసాదం కులం విభజిస్తుంది మానవత్వం కలుపుతుంది మనిషి మతం, కులం, భాష, ప్రాంతం అన్నవి రెండో స్థానంలో ఉండాలి. ముందుగా అతడు మనిషి అన్న గుర్తింపు రావాలి. ముగింపు కులం అనేది మనిషి సృష్టించుకున్న ఒక భ్రమ. ఆ భ్రమలో మునిగి ప్రాణం ఉన్న మనిషిని కన్నా, ప్రాణం లేని కులాన్ని ప్రేమిస్తే మానవత్వం నశించడం ఖాయం. మనకు అవసరం కులాల ప్రాధాన్యం కాదు – మనుషుల మధ్య ఐక్యత. ప్రతి మనసులో ఒక చిన్న మార్పు మొదలైతేనే పెద్ద సామాజిక విప్లవం సాధ్యం. ద్వేషం కాక దయను, భేదం కాక బంధాన్ని, కులం కాక గుణాన్ని గౌరవించే రోజే ఈ భూమిపై నిజమైన మానవత్వం చిగురిస్తుంది. కులాన్ని చూసి కాదు – గుణాన్ని చూసి మనిషిని గౌరవించు. స్వీకరించినది: ఎం.గోపాలకృష్ణ, రిపోర్టర్, పెబ్బేరు.

# పరీక్షల దృష్ట్యా చదువు పై పూర్తి ఏకాగ్రత పెట్టాలి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి**

సంగారెడ్డి ఫిబ్రవరి 27(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం జిల్లాలోని కంది మండలం,కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (మైనార్టీ )ను,అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. మొదట పాఠశాలలో తరగతి గదులు, వాష్‌రూములు, ఆవరణ పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్న భోజన నాణ్యత ను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని స్పష్టంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్ ప్రావీణ్య, పరీక్షలు దగ్గర పడుతున్నందున సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయా, సిలబస్ పూర్తి అయ్యిందా అనే అంశాలపై విద్యార్థుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కృషితో ముందుకు సాగితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని ప్రోత్సహించారు. పాఠశాల లోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతి రోజు శుభ్రత తప్పనిసరిగా ఉండాల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బంది పై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి మౌలిక వసతులు, పిల్లలకు అందిస్తున్న ఆహారం, మెనూ అమలు పరిస్థితులను పరిశీలించారు. చిన్నారుల కు పంపిణీ చేసే షూలు అందరికీ చేరాయా? అనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. తరువాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య, నిర్మాణ దశలు, లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ పరిస్థితులపై ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఫోటో కాప్చరింగ్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# తొర్రూరులో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. తొర్రూరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సీఎం సహాయనిధి చెక్కులను ఆమె లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు చెందిన 87 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 43. 50 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్య చికిత్సలు, ప్రమాదాలు తదితర అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం ఉపశమనంగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అవసర సమయంలో ప్రతి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. సీఎం సహాయనిధి ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలు వైద్య ఖర్చుల కోసం అప్పుల పాలవకుండా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, వేగంగా సహాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయం అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ప్రజాప్రతినిధులు,వార్డ్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# రైతుబంధు రాదు.. ఎరువుల అందవు





**– రైతుల గోస పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం**
**– తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే**

**నంగునూరు, ఫిబ్రవరి 27(తెలంగాణ పత్రిక):**

రైతు బంధు రాక.. యూరియా సకాలంలో అందక రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని మైసంపల్లిలో పెద్దమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవం, వెంకటాపూర్‌లో అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవంలో శుక్రవారం హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దయతో, అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో మళ్ళీ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతులకు మంచి రోజులు వస్తాయన్నారు. మైసంపల్లి గ్రామం అంటే తనకు ఎంతో ఇష్టమని గ్రామాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పెద్దమ్మ తల్లి గుడికి రూ.10లక్షలు రూపాయలు, లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణంతో పాటు 100 శాతం సీసీ రహదారి నిర్మాణం, 32 రెండు పడక గదులు ఇళ్లు నిర్మించామన్నారు. కాళేశ్వరం జలాలతో గ్రామంలో పంటలు బాగా పండుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో సమగ్ర గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. వెంకటాపూర్ లోని అభయాంజనేయ దేవస్థానం అర్చకులు హరీశ్ రావును వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ గ్రామం రైతులు జిల్లాలోని ఆదర్శవంతమైన రైతులని తెలిపారు. గతంలో గ్రామంలో 500 ఎకరాల రైతుల భూములు మురదాబాద్ పరిధిలో ఉండడంతో ఆన్లైన్ కాలేదన్నారు దీంతో రైతు బంధు రాక చాలా ఇబ్బంది పడ్డారని చెప్పారు. సంవత్సరం పాటు కష్టపడి అందరి భూములు ఆన్లైన్ చేపించామన్నారు. దీంతో రైతులకు రైతు బంధు వేయించామన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు అభయాంజనేయ స్వామికి కిరీటం రెండో వార్షికోత్సవం లోపు చేయిస్తామన్నారు. గ్రామ పంచాయతీకి నూతన భవనం మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేలేటి రాధాకృష్ణ శర్మ , మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, వేముల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగం గౌడ్, ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేశ్ గౌడ్ , ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కూతురు రాజిరెడ్డి, బద్దిపడగ కృష్ణారెడ్డి, గ్రామాల స్థానిక సర్పంచులు రేకుల పల్లి సంతోష్ రెడ్డి, సోమిరెడ్డి నరేష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేరళ తరహాలో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన జారే





**– తెలంగాణ రాష్ట్రంలోనే మొదటగా ప్రారంభించిన ఆధునిక అంగన్వాడి కేంద్రం**
**– అశ్వారావుపేట ఎమ్మెల్యే**

**తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఫిబ్రవరి 27)**

జారె ఆదినారాయణ శుక్రవారం దమ్మపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మొదటగా మండలంలో మారుమూల అటవీ ప్రాంతం ఆదివాసిలు నివసించే పూసుకుంట గ్రామంలో స్వయం సహాయక మహిళల కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి, ప్రభుత్వ పాఠశాల (జీపిఎస్) కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదనంతరం ఆర్లపెంట గ్రామంలో స్వయం సహాయక సంఘాల కమ్యూనిటీ భవనం మరియు టీడబ్ల్యూపీఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తదనంతరం పట్వారిగూడెం పంచాయతీ పరిధిలోని సుధాపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. తదనంతరం రాచూరుపల్లి పంచాయతీ పరిధిలోని పాత లచ్చాపురం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జమేదార్ బంజర్ పంచాయతీ గుర్వాయిగూడెం గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం దమ్మపేట మండల కేంద్రం అర్బన్ కాలనీలో పలు సిమెంట్ రోడ్లు ప్రారంభించారు. కేరళ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో మొదటగా నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన అంగన్వాడీ కేంద్రం లో చిన్నారులతో పాటు కూర్చొని వారితో ముచ్చటించి, చిన్నారులకు మెరుగైన ప్రీ-స్కూల్ విద్య, గర్భిణీలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలి అని అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాడుబడిన భవనాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను కూడా త్వరలోనే నూతన భవనాలు నిర్మిస్తాము అని చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో గల ప్రతి పాఠశాలకు మంచినీరు వసతి, ప్రహరీ, టాయిలెట్లు కల్పించే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నాము అన్నారు. పిల్లలకు కు స్వీట్లు పంచి వారు చెప్పే పలు రైమ్స్ విని అభినందించారు. అర్బన్ కాలనీ ఎం.పి.పి.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు షేక్ తస్లీమా, భూక్యా సంతోషి మరియు అంగన్వాడీ టీచర్లు సుమతి, గౌస్య, సీతారావమ్మ, శాంతి బేగం, పద్మ రమణ, ధనలక్ష్మి లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణను శాలువాలతో సన్మానించారు. పలువురు పలు సమస్యలపై విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించి త్వరలో చేస్తాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ రవీందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, రావు గంగాధరరావు, కక్కిరాల రమేష్ అత్తులూరి వెంకట రామారావు, కే వి సత్యనారాయణ, పందేటి పెద్ద వెంకటేశు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, చాట్ల శ్రీను, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల రాంబాబు, యార్లగడ్డ అంజయ్య, రొయ్యల కుమార్, దేవయ్య, కందుల వెంకటేశ్వరావు, వేముల శ్రీను, గట్ల నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ డి.ఈ, ఇరిగేషన్ డి.ఈ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం అశ్వారావుపేటలో ఘనంగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

**– విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనిక రక్తదాతలకు సర్టిఫికెట్లు ప్రదానం**

**అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 27, తెలంగాణ పత్రిక.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట స్థానిక ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో, భద్రాచలం బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించ బడింది. సమాజంలో రక్తదానం పై అవగాహన పెంపొందించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రోగులకు రక్తం అందుబాటులో ఉండేలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని వైద్యులు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి రక్తదాతకు నిర్వాహకులు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరడెంట్ రాధ రుక్మిణి, గైనకాల జిస్ట్ డా. మౌనిక, డా. ఆర్షియా, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ ఆశ వర్ధిని, నర్సింగ్ ఆఫీసర్లు మంగ, వీరాకుమారి, ల్యాబ్ టెక్నిషియన్ ఏడుకొండలు తదితర వైద్య సిబ్బంది పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. వైద్యులు మాట్లాడుతూ రక్తదానం సమాజ సేవలో అత్యున్నతమైన సేవలలో ఒకటని, యువత తరచుగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## మండల విద్యాధికారిగా వనం సత్యనారాయణ.



**నడిగూడెం ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక)**

నడిగూడెం మండల విద్యాధికారిగా వల్లాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న వనం సత్యనారాయణ మండల విద్యాధికారిగా పదోన్నతి పొంది శుక్రవారం కార్యాలయంలో బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు పనిచేసిన ఎంఈఓ భాజ ఉపేందర్, ఉపాధ్యాయులు నూతన ఎంఈఓను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి రామదాసు నాగరాజు, బాబు, సుబ్బారావు ఎం ఆర్ సి స్టాఫ్ నాగరాజు రాజశేఖర్ రామా రావు గురుస్వామి గోవర్ధన్ అంజన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరిక

**– కాంగ్రెస్ పార్టీ కండువా గప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- ఫిబ్రవరి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని చిన్న ఎల్లాపురం గ్రామానికి చెందిన, బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఎనిమిదవ వార్డు మెంబర్ మీసా కుమారస్వామి, బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఐదో వార్డ్ మెంబర్ బానోతు శారద రవి నాయక్ లు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని మహబూబాబాద్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, కాంగ్రెస్ పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు నీలా బాలు నాయక్, వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం



**మెదక్ జిల్లా శంకరంపేట ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక)**

చిన్నశంకరంపేట మండలం సూరారం పాఠశాలలో విద్యార్థులు ఒకరోజు పాటు ఉపాధ్యాయ పాత్రలో విద్యార్థులకు బోధన చేశారు. ప్రధానోపాధ్యాయులుగా,టి.సంధ్య, మండలవిద్యాధికారిగా, బి వంశీ, జిల్లా విద్యాధికారి గా ఆర్. శివ, అడిషనల్ కలెక్టర్‌గా, పి వైష్ణవి,జిల్లా కలెక్టర్‌గా, ఆర్.నవనీత,లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సాయిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలలో పారిశుధ్యం పై అవగాహన పెంచుతాం..

**– మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**చండూరు ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక) :**



చండూరు మున్సిపాలిటీలోని రెండవ వార్డు నుండి మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ లు ప్రారంభించారు. రెండవ వార్డులోని ప్రజలందరిని పలకరిస్తూ, వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ త్వరలోనే మున్సిపాలిటీలో సిసి రోడ్లను, డ్రైనేజీల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అప్పటి వరకు రోడ్లపై మురికినీరు నిల్వ వుండకుండ జాగ్రత్తలు పాటించాలని, ఇండ్ల వద్ద గూణలు వేసుకుని, ఇంకుడు గుంత లాగా చేసుకోవాలని తెలిపారు. ఇండ్ల మధ్య పరిసరాలలో పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్తను రోడ్లపై, డ్రైనేజీల్లో వేయవద్దని కోరారు. ప్రజలందరూ పారిశుధ్యం పై అవగాహన పెంచుకొని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్యం మెరుగుపడినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఆ దిశగా చండూరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకు వెళ్లి పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, రెండో వార్డు కౌన్సిలర్ బుషిపాక వాసు, ఏకాలపు ఆంజనేయులు, బోడ విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణపై శ్రీ సరస్వతీ విద్యాలయం ప్రదర్శన భేష్

**- దోమకొండ సర్పంచ్ఐ రేని నర్సయ్య**



కామారెడ్డి, ఫిబ్రవరి 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్లాస్టిక్ అనర్థాలను వివరిస్తూ కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం లోని శ్రీ సరస్వతీ విద్యాలయం విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శన చాలా బాగుందని దోమకొండ సర్పంచ్ ఐరిని నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో శు క్రవారం గ్రామపంచాయతీ భవనం ముందు చౌరస్తాలో శ్రీ సరస్వతీ విద్యాలయం విద్యార్థులు ప్లాస్టిక్ నివారణ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. నృత్య ప్రదర్శన ద్వారా ప్లాస్టిక్ వల్ల వచ్చే సమస్యలు, వ్యాధులను తమ ప్రదర్శన లో చాలా చక్కగా వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితి గా ఆయన హాజరై మాట్లాడుతూ.... ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణం లో విద్యార్థులు, ప్రజలది ప్రధాన పాత్ర అన్నారు. ఒక్కసారే వాడి పడేసే ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వాడొద్దన్నారు. ప్లాస్టిక్ వాట్లిలో వేడి వస్తువులు పోయటం వల్ల అది విషపూరితం అవుతుందన్నారు.కాన్సర్ లాంటి మహమ్మారి వ్యాధుల పాలయ్యే అవకాశం ఉంద న్నారు.కూరగాయల మార్కెట్ వెళ్లేప్పుడు బట్ట సంచులను, నాన్వెజ్ మార్కెట్ వెళ్లేప్పుడు స్టీల్ బాక్స్ లు ఉపయోగిం చాలన్నారు. తమ వంతు బాధ్యతగా పాఠశాల వారు ఇలాంటి అవగాహన కార్యక్రమాన్ని ఎంచుకోవడం అభినందనీయం అన్నారు. ప్లాస్టిక్ నివారణ పై త్వరలో దోమకొండ లోని వ్యాపారస్తులతో ఒక సమావేశం నిర్వహిస్తామన్నారు. ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, కరెస్పాండంట్ మధుసూదన్ జోషి, గ్రామ కార్యదర్శి, వార్డ్ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అడవిలో వికసించిన ఆణిముత్యం

**- జాతీయస్థాయి క్రికెట్ క్రీడాలో ఎంపికైన తాటి కృష్ణవేణి**

**- అండగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలంలోని మారుమూల ప్రాంతమైన తిరుమలగండి గ్రామానికి చెందిన, తాటి కృష్ణవేణి కృషి పట్టుదలతో క్రికెట్ క్రీడలో రాష్ట్రస్థాయిలో ఎంపిక అయ్యారు. బీసీసీఐ నిర్వహించే వన్డే మహిళా టోర్నీలో, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సిఏ) జట్టులో జాతీయ స్థాయి క్రికెట్ క్రీడలలో ఎంపికైనందుకు గాను, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, గంగారం మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించి, ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలను అందించారు. ఆమెకు కావాల్సిన సహాయ, సహకారాలు మంత్రి సీతక్కఅందిస్తారని, ఇదే పట్టుదలతో జాతీయస్థాయిలో ఎంపిక కావాలని,ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గుంట రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం సమ్మయ్య, కంగాల శీను, వెంకన్న, మోహన్ రావు, అశోక్, సురేష్, బాలకృష్ణ, పల్లె సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేటిపిపి జై భీమ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ...

**- కేటీపీపి చీఫ్ ఇంజనీర్ చిట్టా ప్రగడ ప్రకాష్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక:



జిల్లాలోని గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ జై భీం డైరీ 2026 కాలమానం ఆవిష్కరణ శుక్రవారం కెటిపిపిలో చీఫ్ ఇంజనీర్ చిటా ్టప్రగడ ప్రకాష్ చేతుల మీదుగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ & ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జై భీం డైరీ 2026 క్యాలెండర్ ను వ్యవస్థాపకులు సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆదేశానుసారం కెటిపిపి రిజినల్ ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి రాజేందర్ ఆద్వర్యంలో ఆవిష్కరణ చేశారు. అనంతరం సూపరిం టెడింగ్ ఇంజనీర్ అడ్మిన్ మురళి మోహన్ జై భీం డైరీ కాలమానం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెటిపి పిరీజినల్ కమిటీ సభ్యులు అల్లూరి సంపత్, అజ్మీర జయరాం, సింగారపు సురేష్, బెజ్జల రాజేందర్,గుర్రం నర్సయ్య,బీరెల్లి కొమురయ్య,జర్పుల సమ్మయ్య,మహిళా సభ్యులు ఎ.నిహారిక, గౌతమి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

**- ఇందిరమ్మ ఇళ్లు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డిఫిబ్రవరి 27(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.




వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, టూ బిహెచ్కే గృహాలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, గ్రామీణ త్రాగునీటి సరఫరా పై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆయా శాఖల అధికారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి మండల వారీగా సమీక్షించారు. జిల్లాలో వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి గ్రామంలో ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏ మండలంలోనూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదన్నారు. బోర్వెల్స్ ఫ్లషింగ్, మోటార్ల రిపేర్, పైపుల లీకేజీ రిపేర్లు తదితర పనులకు గ్రామపంచాయతీ నిధులు వినియోగించాలని సూచించారు. తాగునీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని,ఏవేని సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నీటి సమస్యలు పునరావృతమవుతున్న గ్రామాలను ఎంపీడీవోలు స్వయంగా సందర్శించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని చెప్పారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద మెటీరియల్ కంపోనెంట్కు అనుగుణంగా గ్రామపంచాయతీల్లో లేబర్ వినియోగం పెరగాలని, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సక్రమంగా అమలు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. చేపట్టిన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు. మంజూరైన అంగన్వాడి భవనాలను పాఠశాల ప్రాంగణంలో ఉండేలా మార్కింగ్ చేసి గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. స్కూల్ టాయిలెట్లు, అంగన్వాడి, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాల కాంపౌండ్ వాల్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరులు అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న ఇళ్ల గ్రౌండింగ్, నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైతే ఎస్హెచ్జీ గ్రూపుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని, చెల్లింపుల సమస్యలు ఉంటే వివరాలు సమర్పించాలని సూచించారు. టూ బిహెచ్కే గృహాల కోసం ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎల్-2 బెనిఫిషియరీల జాబితాను సేకరించి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, హౌసింగ్ పీడీ చలపతిరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, హౌసింగ్ ఏఈలు, ఎంపీఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కార్డు విలువ ఏమిటి అసలు ప్రయోజనాల పై స్పష్టత

**- అక్రిడేషన్ "ప్రవేశ పాస్" మాత్రమే అధికారం కాదు.**

**- అక్రిడేషన్ హక్కు కాదు - సౌకర్యాలు మాత్రమే.**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 27:

అవసరం జర్నలిజం వృత్తిలో అక్రిడేషన్ కార్డు ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదు - అది ఒక బాధ్యత, ఒక అధికారిక గుర్తింపు అయితే ఇటీవలి కాలంలో దీని విలువను కొందరు తప్పుగా ఉపయోగించడం వల్ల అసలు ఉద్దేశ్యం మరుగున పడుతోంది. అక్రిడేషన్ కార్డు నిజంగా ఏం ఇస్తుంది? దాని అసలు విలువ ఏమిటి? చూద్దాం. అధికారిక గుర్తింపు అక్రిడేషన్ కార్డు అనేది ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన మీడియా సంస్థ ద్వారా జారీ అయ్యే అధికారిక ధృవీకరణ. వ్యక్తి నిజమైన జర్నలిస్టు అని నిర్ధారిస్తుంది ప్రభుత్వ వృత్తి నిర్వహణలో సౌలభ్యం అక్రెడేషన్ ఉన్న జర్నలిస్టులకు ఫీల్డ్లో పని చేయడంలో కొంత సౌలభ్యం ఉంటుంది. అధికారులతో సమాచార మార్పిడి సులభం సంఘటన స్థలాలకు చట్టబద్ధ ప్రవేశం ప్రెస్ బ్రీఫింగ్స్లో ప్రాధాన్యత కానీ ఇది చట్టానికి మించిన హక్కులు ఇవ్వదు. కొన్ని పరిమిత సౌకర్యాలు రాష్ట్రాన్ని బట్టి కొన్ని సౌకర్యాలు ఉండొచ్చు: ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రాధాన్యత కొన్నిచోట్ల ప్రయాణ రాయితీలు అధికారిక సమాచారానికి త్వరిత ప్రాప్తి డబ్బు వసూలు చేసే లైసెన్స్ కాదు అధికారుల పై ఒత్తిడి చేసే ఆయుధం కాదు ప్రభుత్వ ప్రకటనలు తెచ్చుకునే హామీ కాదు చట్టానికి అతీత రక్షణ కాదు యాక్రిడిటేషన్ ఉన్నా చట్టం అందరికీ సమానం. విశ్వసనీయత బాధ్యతాయుత జర్నలిజం ప్రజాస్వామ్యానికి సేవ చేసే నిబద్ధత కార్డు చేతిలో ఉండటం కాదు నైతికత గుండెల్లో ఉండటం ముఖ్యం. అక్రిడేషన్ వ్యవస్థను దుర్వినియోగం చేసే ప్రవణత పెరిగితే నిజమైన జర్నలిస్టుల ప్రతిష్ట దెబ్బ తింటుంది. పారదర్శక



ప్రమాణాలు అవసరం అర్హతల పరిశీలన కఠినంగా ఉండాలి వృత్తి నైతికతకు ప్రాధాన్యం ఇవ్వాలి జర్నలిజం గౌరవం కార్డులో కాదు - నిజాయితీలో ఉంటుంది.

# పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ 95వ వర్ధంతి

కామారెడ్డి, ఫిబ్రవరి 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో భారత జాతీయోద్యమ వీరులు చంద్రశేఖర్ ఆజాద్ 95 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కేయూ లైబ్రరీ ముందు ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. కె.యు. అధ్యక్షులు బి.బాలకృష్ణ, తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కో- కన్వీనర్ పి.అనూష లు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం పోరాడుతూ భారత జాతీయోద్యమ విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ 1931 ఫిబ్రవరి 27న తన వేడి నెత్తురు ధారబోసి అమరుడయ్యాడని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన చంద్రశేఖర్ ఆజాద్ దేశ ప్రజలకు ముఖ్యంగా విద్యార్థి ,యువతకు స్ఫూర్తిదాయకమని వారు తెలిపారు. నేటి విద్యార్థి, యువకులు చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తితో విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా, కుల,మత, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధి కోసం బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించాలని, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్



టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని, పీహెచ్.డి అడ్మిషన్ ఉన్న ప్రతి విద్యార్థికి ఫెలోషిప్ ఇవ్వాలని, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నాయకులు హర్షిత, అరుణ్, నవీన్, చందు,అక్షయ, హరి చందన, పృథ్వి ,నాగరాజు, వివేక్ ,ధనలక్ష్మి ,లావణ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు పిఎంఈ పరీక్షలను నిర్వహించాలి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 27

డిజిఎంఎస్(డైరక్టరేట్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ) వారి సహకారముతో రెండవ జోనల్ వర్క్ షాప్ లో భాగముగా ఓహెచ్ఎస్ డాక్టర్లకు అంతర్జాతీయ కార్మిక సంస్థ ( ఐఎల్ఓ) ప్రమాణాలను అనుసరించి కోల్ అనుబంధ సంస్థలలోని బొగ్గు గనులలో పని చేసే ఉద్యోగులకు కోల్ వర్కర్ నిమోకోనియోసిస్ నిర్ధారణ కోసం జరిపే చెస్ట్ రేడియోగ్రాఫ్ క్లాసిఫికేషన్ పై 2 రోజుల పాటు కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ అధ్యక్షతన డిజిఎంఎస్ అడ్వైసర్ & రిటైర్డ్ డిఎంఎస్ డా. కౌశిక్ సర్కార్ వారిచే నిర్వహించిన వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి డైరక్టర్(పి&పి) కే.వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సంధర్భముగా డైరక్టర్(పి&పి) కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రెండు రోజులపాటు రెండవ జోనల్ వర్క్ షాప్ కార్యక్రమం లో చర్చించిన అంశాలను అనుసరించి అంతర్జాతీయ కార్మిక సంస్థ ( ఐ ఎల్ ఓ) ప్రమాణాలను లోబడి మైనింగ్ ఇండస్ట్రీలలో పనిచేసే ఉద్యోగుల ఆరోగ్య భద్రత కొరకు సమయాన ుకులముగా ఉద్యోగులందరికి పిఎంఈ ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. అదే విధముగా ఉద్యోగులందరికి గనులలోని పని ప్రదేశాలలో తీసుకొనవలసిన ఆరోగ్య రక్షణ కొరకు తీసుకొనవలసిన చర్యల గురించి వివరించాలని తద్వారా ఉద్యోగులు రోగాలబారిన పడకుండా ఉంటారని, సహజ మరణాల సంఖ్యను కూడా తగ్గించవచ్చని తెలిపారు. అనంతరం ఈ శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్లకు సర్టిఫికెట్ల ప్రధానం చేసి, రెండు రోజులపాటు రెండవ జోనల్ వర్క్ షాప్ లో పరిశ్రమలలో వృత్తి ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం



చేయడం కొరకు డాక్టర్లకు విలువైన సూచనలు చేసిన డిజిఎంఎస్ అడ్వైసర్ & రిటైర్డ్ డిఎంఎస్ డా. కౌశిక్ సర్కార్ ని అభినంధించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్(పి&పి) కే.వెంకటేశ్వర్లు డిజిఎంఎస్ అడ్వైసర్ & రిటైర్డ్ డిఎంఎస్ డా. కౌశిక్ సర్కార్ తో పాటు సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, జిఎం(సేఫ్టీ) కే.సాయిబాబు, జిఎం(సేఫ్టీ) కేజిఎం రీజియన్ కృష్ణ గోపాల్ తివారీ, ఏసిఎంఓ ఎం.ఉష, ఓహెచ్ఎస్ డా. పి. రమేష్ బాబు, సింగరేణి వ్యాప్తముగా గల సింగరేణి ఏరియా ఆసుపత్రుల డిస్పెంసరిల హెచ్ఓడి డాక్టర్లు, వెస్టర్న్ కోల్ఫీల్డ్స్ లిమిటెడ్ , ఈఎస్ఐసి ఇతర సంస్థల నుండి వచ్చిన వైద్యులతో కలిపి మొత్తం 50 మంది డాక్టర్లు ఈ వర్క్షాప్లో పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష గ్రాంట్లు నిధులు మార్చ్ మొదటి వారంలోగా ఖర్చు చేయాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , ఫిబ్రవరి 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సమగ్ర శిక్ష గ్రాంట్లు పీఎం శ్రీ నిధులు మార్చి మొదటి వారంలోగా ఖర్చు చేయాలి. సమగ్ర శిక్షగ్రాంట్లు పి యం శ్రీపథకం కింద మంజూరైన నిధులను మార్చి నెల మొదటి వారంలోగా పూర్తిగా వినియోగించాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎంఈఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఎంఈఓ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలోని అన్ని పీఎం శ్రీ పథకం కింద పాఠశాలల్లో సివిల్ వర్క్సతో పాటు ఇతర ఇంటర్వెన్షన్ల వారీగా కేటాయించిన నిధులను వచ్చే నెల మొదటి వారంలోగా పూర్తిగా ఖర్చు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి మొదటి వారంలో నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి, సివిల్ పనులు పూర్తి చేసి, సంబంధిత బిల్లులను ట్రెజరీలో సమర్పించాలని ఆదేశించారు. అవసరమైతే ట్రెజరీ అధికారులతో సంప్రదించి, పూర్తయిన పనులకు సంబంధించిన నిధులు వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేసి బిల్లులు సమర్పిం చాలని, నిర్దేశిత గడువులోగా మొత్తం పనులు పూర్తి చేసి నిధులు వినియోగిం చాలని ఎంఈఓలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల వారీగా పనుల పురోగతిని ఎంఈఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశం లో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, టీఎస్‌డబ్ల్యూఐ ఇంజనీర్ సంతోష్, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి అరాచకమే కాంగ్రెస్ పాలన జోడెడ్లు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రజల విశ్వాసం గులాబీ జెండాపైనే నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రానికి కావాలి.
- మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగురుతుంది.
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కౌన్సిలర్లకు సన్మానం ఆలంపూర్ విజేతలకు కేటీఆర్ అభినందనలు.
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్లకు ఘన సన్మానం..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)27/02/26

ఆలంపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన కౌన్సిలర్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు తదితర ముఖ్య నేతలు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్‌పైనే ఉందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని ఆయన విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల



ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మాదిగ హక్కుల దండోరా ఆరవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ

- నియోజకవర్గం ఇంచార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్.

హుజురాబాద్ ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణం ఆబాది జమ్మికుంటలో మాదిగ హక్కుల దండోరా ఆరవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంహెచ్డి నాయకులు హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి, మాదిగల ఉద్యమ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగ సామాజిక హక్కుల సాధన కోసం ,దండోరా ఉద్యమం నిరంతరం పోరాట పతం పోరాటపదంలో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన విషయంలో స్పష్టమైన పోరాటం చేసి వాటిని సాధించుకోవడం జరిగిందని మాదిగల హక్కులకు ఎక్కడ నష్టం జరిగిన వివిధ రకాల పద్ధతులలో మాదిగ హక్కుల దండోరా తన గళాన్ని గట్టిగా వినిపిస్తూ వస్తుందన్నారు మాదిగల సంక్షేమం సామాజిక న్యాయం సమాన అవకాశాలు సాధన వంటి అంశాలపై ఉద్యమం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు రాజ్యాంగ బద్ధ హక్కుల పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు మాదిగ హక్కుల దండోరా 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, ఉద్యమ స్ఫూర్తితో జరిగాయి.ఈ సందర్భంగా నాయకులు ఉద్యమ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా నిర్వహిస్తూ హక్కుల సాధన దిశగా పోరాటాన్ని బలోపేతం చేస్తామని నియోజకవర్గ



ఇన్చార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ తెలిపారు .ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, దొడ్డే దిలీప్, దొడ్డే అరుణ్ కుమార్, శనిగరపు అజయ్ కుమార్, అభిరామ్, వీరెల్లి శ్రీమాన్ ,నరేష్, వీరల్లి సమ్మయ్య, కోలా రాజు తదితరులు పాల్గొన్నారు.

# 10వ బెటాలియన్‌లో ఘనంగా ప్రారంభోత్సవాలు

- ముఖ్య అతిథిగా అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ హాజరు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)27/02/26

జోగుళాంబ గద్వాల్ జిల్లాలోని 10వ బెటాలియన్‌లో నిర్వహించిన పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు సంజయ్ కుమార్ జైన్, ఐపీఎస్,అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, బెటాలియన్స్, హైదరాబాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా 10వ బెటాలియన్ ఇన్‌చార్జ్ కమాండెంట్ శ్రీ ఎం. జయరాజు గారు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., గారు పూల మొక్క అందజేసి అతిథిని ఆహ్వానించారు. తదుపరి 10వ బెటాలియన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అదనపు డీజీపీ గారు ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన సాయిధ కన్వెన్షన్ హాల్‌ను ఘనంగా ప్రారంభించారు. అనంతరం సాయుధ చైతన్య స్కూల్‌లో వేదికపై కొత్తగా నిర్మించిన షెడ్‌ను ప్రారంభించారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన టెన్నిస్ కోర్టును కూడా ప్రారంభించారు. తరువాత బెటాలియన్ పరిధిలో త్వరలో నిర్మించబోయే 30 షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజ నిర్వహించారు. స్కూల్ ఆవరణలో అదనపు డీజీపీ గారు, జిల్లా ఎస్పీ గారు మొక్కలు నాటారు. సాయిధ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు డీజీపీ గారు తన ప్రసంగంలో జడ్చర్ల గొల్లపల్లి చెరువులో మృతదేహాలను వెలికితీసిన ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికలు, గోవా రాష్ట్రంలో జరిగిన పరేడ్, బీహార్ రాష్ట్రంలో నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందిని ప్రశంసించారు. అలాగే 10వ బెటాలియన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.



అసిస్టెంట్ కమాండెంట్లు నరేందర్ రెడ్డి గారు మరియు పాణి గారికి ఉత్తమ సేవ పతకాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, బెటాలియన్‌లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సిబ్బందికి ఉత్తమ వాతావరణాన్ని కల్పించడంతో పాటు భవిష్యత్తులో మరింత ఉత్తేజాన్ని అందిస్తాయని తెలిపారు. ఇలాంటి సదుపాయాలు పోలీసు సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ కమాండెంట్ శ్రీ ఎం. జయరాజు, అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ఇటిక్యాల ఎస్సై రవి, బెటాలియన్ అధికారులు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నరసింహారాజు, ఆర్పి సింగ్, ధర్మారావు, రాజేశం, రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల పెంపకం పై శిక్షణ విజయవంతం




ఆత్మకూర్: ఫిబ్రవరి 27, (తెలంగాణ పత్రిక):

ఉన్నతి శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయం లో పుట్టగొడుగుల పెంపకం మరియు మార్కెటింగ్‌పై నిర్వహించిన 10 రోజుల ఉచిత శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఆత్మకూరు, దామెర, శాయంపేట, నడికూడ, పరకాల మండలాలకు చెందిన మొత్తం 29 మంది అభ్యర్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. అందులో ఆత్మకూరు మండలం నుంచి 9 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 60 పనిదినాలు పూర్తి చేసిన ఉపాధి హామీ కార్మికులకు ఈ శిక్షణ అందించబడింది. శిక్షణ చివరి రోజున ఆర్ఎస్ ఈటిఐ- ఎస్బిఐ ఆధ్వర్యంలో హసన్‌పర్తిలో పరీక్ష నిర్వహించి, అభ్యర్థులకు టూల్‌కిట్‌లు అందజేశారు. 10 రోజుల శిక్షణ అనంతరం కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంఓఆర్డీ) నుండి సర్టిఫికెట్లు అందజేయ నున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో హనుమకొండలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు, దామెర, నడికూడ మండలాల సహాయ ప్రాజెక్టు అధికారులు రాజిరెడ్డి, శారద, విద్యావతి, ఆర్ఎస్ఇటిఐ డైరెక్టర్ రవి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంయుక్త సంచాలకుడు శ్రీనివాస్, శిక్షకులు మరియు అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా గ్రామీణ యువత స్వయం ఉపాధి వైపు ముందడుగు వేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## శ్రీ.శివపంచాయతన శివాలయం ప్రథమ వార్షికోత్సవము. లంగాడాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు..



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం ఫిబ్రవరి 27..

నిజాంబాద్ జిల్లా.బోధన్ మండలంలోని లంగాడాపూర్ గ్రామానికి దగ్గరలో శివపంచాయతన శివాలయం లో ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం హోమం ఈరోజు ఉదయం నుండి కార్యక్రమం నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శివునికి ప్రత్యేక హోమం అభిషేకం. చేసేటప్పుడు డెలికేట్ . గంగ శంకర్ దంపతులు.పూజలో పాల్గొన్నారు వారి చేత హోమం అభిషేకం చేయించడం అలాగే ఈ యొక్క ఆలయం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తూ ఈ ప్రథమ వార్షికోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భగవంతుని అనుగ్రహం పొందుతూ ఆరోగ్యం భోగభాగ్యాలు సుఖ సంతోషాలు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని గ్రామ ప్రజలందరికీ శివుని ఆశీస్సులు ఉండాలని కోరుతూ ఆలయ అర్చకులు రాకేష్ పంతులు. మరియు ఆలయ గ్రామాభివృద్ధి కమిటీ లంగాడా పూర్. గ్రామ ప్రజలు

## ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి, ఫిబ్రవరి 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో కొత్త జాతీయ రహదారులపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీ సురేష్ షెట్కర్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీనీ కలిసి వినతిపత్రం సమర్పించడం పట్ల దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు ఎంపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ రహదారిలో భాగంగా కామారెడ్డి జిల్లాలోని బిటిఎస్ పై బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపాలని ఎంపీని తాము కోరగా. ఈ విషయమై కేంద్ర మంత్రిని కలిసి నిధులు మంజూరు చేయాలి. కోరగా అందుకుమంత్రి స్పందించినట్లు కాంగ్రెస్ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ సెట్ కార్ కు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుషబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్, సర్పంచ్ ఐరేని నరసయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నల్లపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి, మర్రి శేఖర్,మల్లారెడ్డి పెంటయ్య,తోపాటు పలువురున్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో బీజేపీ కార్పొరేటర్ కు సన్మానం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27,(తెలంగాణ పత్రిక )

మంచిర్యాల పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం 12 వ డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ కస్తూరి నాగరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగరాజు మాట్లాడుతూ కుమ్మెర గ్రామంలో చిన్నారి మృతి ఘటన అందరిని తీవ్రంగా కలిచి వేసిందన్నారు .ప్రభుత్వం ధోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు చిన్నారి మృతికి కాసేపు మౌనం పాటించారు.పట్టణంలో రజకుల సమస్యలపై కార్పొరేషన్ సమావేశంలో లేవనేత్తుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం పట్టణ అధ్యక్షులు పరిపెల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కొత్తకొండ పోశం,ఉపాధ్యక్షులు పోచంపెల్లి ధర్మయ్య, నల్లూరి మల్లయ్య, నాయకులు లింగమూర్తి,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మొదటి జిపి సమావేశంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం



కామారెడ్డి ,ఫిబ్రవరి 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ గ్రామ పాలకవర్గ మొదటి సమావేశంలో శుక్రవారం పాలకవర్గాన్ని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి శాలువాలు కప్పి సన్మానించి శుభాభినందనలు తెలియజేశారు. సర్పంచ్ ఐరేని నర్సయ్య ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ వార్డు సభ్యులందరికీ శాలువాలు కప్పి సన్మానించారు. నూతన పాలకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వము తోడ్పాటు నిస్తుందని అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా స్వామి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్ పాలకుర్తి శేఖర్ గఫర్ నిమ్మ నర్సింలు ఐరేని రాజేందర్ బొబ్బసాని సుధాకర్ వాడు సభ్యులు కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు పట్టణ కేంద్రంలోని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 27:



పెబ్బేరు పట్టణ కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఎస్సై యుగంధర్ రెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేర్‘లో వెళ్తున్న వాహనాలను కృష్ణనాయక్, ఆంజనేయులు, కానిస్టేబుల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా TS 32 A 2181 వాహనం మీద ప్రయాణిస్తున్న వారేష్ వయసు 30 తండ్రి మసన్న కులం (బీసీ – కుర్వ) వైశాఖపూర్ గ్రామం మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్నట్టు పోలీసులు తనిఖీలో గుర్తించారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ ఆంజనేయులు మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన ప్రాంతంలో వరుస యాక్సిడెంట్ మరణాల దృష్ట్యా ఈ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలపడం జరిగింది.

## కామారెడ్డి జిల్లాలోనిజర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును రెండు నెలలకు పొడిగింపు

– కామారెడ్డి డీపీఆర్ఓ

కామారెడ్డి, ఫిబ్రవరి 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర పౌర సంబంధాల సమాచార శాఖ (ఐ & పిఆర్) శాఖ రాష్ట్ర జిల్లా స్థాయి జర్నలిస్టులకు జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువును రెండు నెలల పాటు పొడిగించిందనీ కామారెడ్డి జిల్లా పౌర సంబంధాల సమాచార శాఖ (డీపీఆర్ఓ) అధికారి తిరుమల ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈనెల 28.02.2026తో ముగియనున్న నేపథ్యంలో, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీల (డిఎంఎసి) ఏర్పాటు ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నందున, ఎస్ఎంఎసి, డీఎంఏసి సమావేశాలు నిర్వహించడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కార్డుల గడువును 01.03.2026 నుండి 30.04.2026 వరకు రెండు నెలల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ మేరకు 24.02.2026 తేదీతో లేఖ నం. 003491/ ఎం ఆర్ /2024 ద్వారా అన్ని డిఎం ఎసి చైర్మన్లు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయబడ్డాయన్నారు. ప్రస్తుత జిల్లా జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు 30.04.2026 వరకు చెల్లుబాటు అవుతాయని ఐ , పిఆర్ శాఖ ప్రత్యేక కమిషనర్ సీహెచ్. ప్రియాంక తెలిపినట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రేపు మధ్యాహ్నం నుండి జర్నలిస్టులు డిపిఆర్ఓ కార్యాలయం నుండి స్టిక్కర్లను తీసుకోవాల్సిందిగా డీపీఆర్ఓ తిరుమల ఆ ప్రకటనలో తెలిపారు.

# మున్సిపల్ పాలకవర్గాన్ని సన్మానించిన ఆర్యవైశ్య యువజన సంఘం

హుజురాబాద్ ఫిబ్రవరి 27 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ దిలీప్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ తో పాటు ఆర్యవైశ్య కౌన్సిలర్లుగా ఎన్నికైన 25వ వార్డు కౌన్సిలర్ బచ్చు మాధవి శివశంకర్, 30వ వార్డు కౌన్సిలర్ చందా రాజు ఇతర వార్డు కౌన్సిలర్లు చింత శ్రీనివాస్ కొలుగూరి సురేష్ గుర్రం పరశురాం దిడ్డి రామ్ జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక గీతా మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన ప్రజా ప్రతినిధులకు శాలువాలు, పూలమాలతో సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలని, పట్టణ అభివృద్ధి కోసం కృషి చేయాలని సంఘం ప్రతినిధులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య యువకులు, పెద్దలు, వ్యాపారులు సంఘ సభ్యులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజాప్రతినిధులు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం జమ్మికుంట ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవునూరి వినయ్ యాదవ్ శ్రీధర్ చిటికేసి నందయ్య అయిత మహేష్ లంకెలపెల్లి శరత్ యాంసాని సురేష్ సంతోష్ మంచాల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పట్టా పాస్ బుక్, ఆర్ఓఎఫ్ ఆర్ కలిగిన ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

– మహబూబాబాద్ జిల్లా వ్యవసాయాధికారి అజ్మీర శ్రీనివాసరావు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, పట్టా పాస్ బుక్ అదేవిధంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ కలిగిన ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు తెలియజేశారు. గూడూరులోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో, రైతులకు పలు సూచనలను ఇచ్చారు. పంటల నమోదు కోసం వ్యవసాయ శాఖ శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా, డిజిటల్ సర్వే చేపట్టినట్లు తెలిపారు. ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్వేను వేగంగా పూర్తి చేసేందుకు వాలంటీర్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు వాలంటీర్లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. గాజులగట్టు గ్రామంలో, వాలంటీర్ల ద్వారా రెవెన్యూ గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ వారీగా అదేవిధంగా సబ్ సర్వే నెంబర్ వారిగా రైతులు ఏ పంట వేశారు. ఎప్పుడు వేశారని పంట వివరాలు ఈ డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వీరు క్షేత్ర స్థాయిలో పంటల ఫొటోలు తీసి డిజిటల్ పద్ధతిలో నమోదు చేస్తారని వెల్లడించారు. పంట నమోదు వివరాలతో కూడిన ఫొటోలు తీసి ప్రభుత్వ యాప్‌లో అప్‌లోడ్ చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల ప్రభుత్వానికి పంట దిగుబడి పై కచ్చితమైన అంచనా రావడమే కాకుండా, రైతులకు సకాలంలో పథకాలు అందుతాయని తెలిపారు. రైతులు సర్వే నంబర్, రైతుల వారీగా పంట ఫొటోలు తదితర వివరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మహమ్మద్ అబ్దుల్ మాలిక్, గుండెంగా ఏఈఓ మధు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ 50కి పైగా దొంగతనాల గుట్టురట్టు

– డీఎస్పీ విట్టల్ రెడ్డి

కామారెడ్డి, ఫిబ్రవరి 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలోట్రాన్స్‌ఫార్మర్ల చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్ 50కి పైగా దొంగతనాల గుట్టురట్టు కాగా నలుగురు నిందితుల ను అరెస్ట్ చేసి భారీగా నగదు, బంగారం, వాహనాలు స్వాధీనం. చేసుకున్నట్లు డి.ఎస్.పి విట్టల్ రెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. జిల్లాలోని వ్యవసాయ భూముల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నుండి కాపర్ కాయిల్స్ , ఆయిల్‌ను దొంగలిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను కామారెడ్డి జిల్లా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి మీడియాకు కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 8వ తేదీన మద్నూర్ మండలం పెద్దఎక్లారా గ్రామ సమీపంలో ఒక ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్ కాయిల్ దొంగిలించిన ఘటనపై గ్రామ పంచాయతీ అధికారి మన్నే సంతోష్ ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేక నిఘా ఉంచిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించారు.తెలంగాణ (జుక్కల్) మహారాష్ట్రకు చెందిన ఈ ముఠా సభ్యులు గతంలో నిజామాబాద్ జైలులో ఉన్నప్పుడు పరిచయమయ్యారు. జైలు నుండి విడుదలయ్యాక సులభంగా డబ్బు సంపాదించేందుకు ఈ దొంగతనాలకు తెరలేపారు. ఇప్పటివరకు మద్నూర్, జుక్కల్, పిట్లం, బిచ్కుంద ప్రాంతాల్లో దాదాపు 50కి పైగా ట్రాన్స్‌ఫార్మర్లను వీరు ధ్వంసం చేసినట్లు విచారణలో తేలింది. అరెస్ట్ అయిన నిందితులు కాంబ్లె సుభాష్ జుక్కల్ (హత్య కేసు నిందితుడు)పింజారి కరీం జుక్కల్, సురేఖ అర్జున్ తాంబే మహారాష్ట్ర, సునీల్ శ్యామ్ రావు వాగ్మారే మహారాష్ట్ర,పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు (అర్జున్ సకారం తాంబే, భీమ్ రావు) కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. స్వాధీనం చేసుకున్న నగదు: 30 వేల రూపాయలు

## ప్రభుత్వం రైతులకు రైతుబంధు వెంటనే విడుదల చేయాలి

– బిఆర్ఎస్ గణపురం మండల అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 తెలంగాణ పత్రిక:

జిల్లాలోని గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసాను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాసంగి వరి నాట్లు పూర్తి నెల రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేయడంలో జాప్యం చేయడం తగదని ఆయన అన్నారు.మున్సిపల్ ఎన్నికలు అనంతరం రైతుబంధు ఇస్తామని హడావిడిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు మాట నిలబెట్టుకోలేదన్నారు.మొదట డిసెంబర్ ఆపై సంక్రాంతి ఇప్పుడు మార్చి అంటూ రైతుబంధును వాయిదా వేస్తూ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని విమర్శించారు. రైతు బంధు చెల్లించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయరని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో రైతుల ఓట్ల కోసం ఒకసారి మాత్రమే రైతుబంధు ఇచ్చి ఆ తర్వాత సహకార ఎన్నికలను కూడా రద్దు చేయడం వెనక రైతుబంధు ఇవ్వాలనే ఉద్దేశంలేదని ఆరోపించారు. రైతుబంధును కేవలం ఎన్నికల ఎరగా వాడుతు న్నారని రైతులు తెలంగాణ ప్రజానీకం భావిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదు కోవాలన్నారు. రైతుల పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని 2 లక్షల రుణమాఫీ సైతం పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను కూడగట్టి పోరాటాన్ని చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి ,రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు.



## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన జుక్కల్ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

కామారెడ్డి ,ఫిబ్రవరి 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోనిమహమ్మద్ నగర్ మండలం తెల్గాపూర్, హాసన్ పల్లి గ్రామాలలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు భూమి పూజతో పాటు గాలిపూర్ గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు రూ. 52 లక్షల వ్యయంతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నానని అన్నారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం పని చేస్తున్నాని చెప్పారు. వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నానని పునరుద్ఘటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.